
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 152 విశాఖపట్నం | సోమవారం 15 ఫిబ్రవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00

# గల్ఫ్‌లో భారత సంతతికి బాసట

**– ప్రధాని మోదీ భరోసా**



**తిరువనంతపురం, ప్రజాపాలన :** గల్ఫ్‌లో భారతీయ సంతతి దేశానికి గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కరోనా సమయంలో గల్ఫ్‌లో చిక్కుకుపోయిన వేలాది భారతీయులను వందే భారత్ మిషన్ ద్వారా దేశానికి రప్పించామని చెప్పారు. గల్ఫ్ దేశాల్లో భారతీయులతో ముచ్చటించి వారితో కలిసి భోజనం చేశానని గుర్తు చేశారు. గల్ఫ్‌లో పనిచేస్తున్న భారతీయులందరికీ తమ ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని ప్రధాని భరోసా ఇచ్చారు. కేరళలో భారత్ పెట్రోలియంకు చెందిన రూ 6000 కోట్ల పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ప్రధాని ఆదివారం జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టులతో భారత వృద్ధిని పరుగులు పెట్టిస్తాయని అన్నారు. గల్ఫ్ దేశాల్లో జైళ్లలో మగ్గిన భారతీయులను పలు గల్ఫ్ దేశాలు విడుదల చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించారు. గల్ఫ్ దేశాలు తన విజ్ఞప్తికి స్పందించి భారతీయ సంతతి పట్ల శ్రద్ధ కనబరిచాయని పేర్కొన్నారు.

# 17న ఏపీలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ?




**అమరావతి, ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలకు..ఈ నెల 17న షెడ్యూల్ విడుదలవుతుందంటూ ప్రచారం జరుగుతోంది. నోటిఫికేషన్ విడుదల చేసిన 4 వారాల్లోపే...ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. మార్చి 15లోపు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. గతేడాది మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయగా...అర్థాంతరంగా ప్రక్రియను నిలిపివేశారు. ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించేందుకు ఎస్ఈసీ సుముఖంగా ఉన్నారు. రెండు విడతల పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యాయి.. మూడు, నాలుగో విడత పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసుకుంటోంది. ఓ వైపు ఈ పనుల్లో బిజీగా ఉంటూనే.. మరోవైపు మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించింది ఎన్ఈసీ. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వంతో ఎస్ఈసీ సంప్రదింపులు జరిపింది. ఈ మేరకు ప్రభుత్వం కూడా అంగీకారం తెలిపింది. దీంతో వీలైనంత త్వరగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి.. ఆ తర్వాత నోటిఫికేషన్.. వచ్చే నెలలో పోలింగ్ నిర్వహించాలని ఎస్ఈసీ కసరత్తు మొదలు పెట్టింది. అయితే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్.. నోటిఫికేషన్ ఎలా ఉండబోతోందనే చర్చ నడుస్తోంది. గతేడాది మార్చిలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ నామినేషన్ల స్క్రూటినీ దశలో ఆగిపోయింది. ఆగిన ప్రక్రియను తిరిగి అక్కడ నుంచే ప్రారంభిస్తామని.. నాడు ఎస్ఈసీ ప్రకటించింది . దీంతో ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు దానికి అనుగుణంగా జరుగుతాయా..? ప్రక్రియ మొదటి నుంచి జరిగేలా షెడ్యూల్, నోటిఫికేషన్ ఇస్తారా..? అనేది చర్చనీయాంశంగా మారింది.

## రెండో విడతలో 80 శాతం స్థానాలు గెలిచాం: సజ్జల




**అమరావతి, ప్రజాపాలన :** రెండో విడతలో 80 శాతం స్థానాలు గెలిచామని ప్రభుత్వం సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2640 మంది వైసీపీ మద్దతుదారులు గెలిచారని చెప్పారు. టీడీపీ 538, జనసేన 35, బీజేపీ 5, ఇతరులు 98 మంది గెలిచారని సజ్జల పేర్కొన్నారు. ప్రజలు సీఎం జగన్‌తోనే ఉన్నారని పంచాయతీ ఫలితాలతో తేలిందని సజ్జల స్పష్టం చేశారు. గెలిచిన వైసీపీ మద్దతుదారుల ఫొటోలు వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు. ఫేక్ వెబ్‌సైట్‌తో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ఫలితాలపై చర్చకు చంద్రబాబు సిద్ధమేనా? అని ప్రశ్నించారు. ప్రజాతీర్పును టీడీపీ వక్రీకరిస్తోందని సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు.

## అమెరికాలో ప్రజాస్వామ్యం బలహీనపడింది: జో బైడెన్



**వాషింగ్టన్ :** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను శనివారం రోజు నిర్దోషిగా తేల్చింది. ఈ క్రమంలో అగ్రరాజ్య అధినేత జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో ప్రజాస్వామ్యం బలహీనంగా ఉందని బైడెన్ అభిప్రాయపడ్డారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. జనవరి 6న అమెరికాలోని క్యాపిటల్ భవనం వద్ద ట్రంప్ మద్దతుదారులు అలజడి సృష్టించారు. ఈ అల్లర్లలో ఓ పోలీసు అధికారి సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కాగా.. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన డెమొక్రాట్లు.. అల్లర్లను డొనాల్డ్ ట్రంపే ప్రోత్సహించారంటూ ఆయనపై యూఎస్ కాంగ్రెస్‌లో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అక్కడ ఈ తీర్మానం నెగ్గి.. సెనేట్‌కు చేరింది. దీంతో ట్రంప్ అభిశంసన తీర్మానంపై సెనేట్‌లో గత బుధవారం విచారణ ప్రారంభమైంది. నాలుగు రోజులపాటు ఈ విచారణ సాగగా.. శనివారం రోజు అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరిగింది. మొత్తం 100 మంది సభ్యులున్న సెనేట్‌లో ట్రంప్‌పై అభిశంసనకు అనుకూలంగా 57 మంది ఓటేస్తే.. వ్యతిరేకంగా 43 మంది ఓటు వేశారు. ట్రంప్ అభిశంసనకు అవసరమైన 67 ఓట్లు రాకపోవడంతో.. ఈ తీర్మానం వీగిపోయింది. దీంతో మాజీ అధ్యక్షుడు ట్రంప్‌ను సెనేట్ నిర్దోషిగా తేల్చింది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. అమెరికాలో ప్రజాస్వామ్యం బలహీనపడిందన్నారు. ట్రంప్ విషయంలో సెనేట్ ఇచ్చిన తీర్పు ఈ విషయాన్ని గుర్తు చేస్తుందని వ్యాఖ్యానించారు. అంతే కాకుండా సత్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్క అమెరికన్‌పైనా ఉందన్నారు.

## తక్షణం ఫాస్టాగ్‌కు మళ్లాల్సిందే: నితిన్ గడ్కరీ




**నాగ్‌పూర్, ప్రజాపాలన :** వాహనాల వినియోగదారులు తక్షణం ఫాస్టాగ్ విధానంలోకి మారాల్సిందేనని కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఇక ఎంతమాత్రం ఫాస్టాగ్ గడువును ఇక ముందు పొడిగించేది లేదని ఆదివారం స్పష్టం చేశారు. టోల్‌ప్లాజాల వద్ద ఈ-పేమెంట్

బహుజనుల ఆత్మగౌరవ సాధనే

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి లక్ష్యం

- బహుజనులందరినీ కలుపుకుని త్వరలో స్వతంత్ర బహుజన ఆత్మగౌరవ ఉద్యమం
- గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమ నిర్మాణం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణ సదస్సులో పిలుపు నిచ్చిన కటికల శివభాగ్యారావు




**విజయవాడ, ఫిబ్రవరి 14 (ప్రజా పాలన) :** 74 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో 85 శాతం మందిగా ఉన్న బడుగు బలహీనవర్గాలు,తమ ఆత్మ గౌరవాన్ని నిలుపుకోలేకపోవడం వల్ల భారతదేశం అభివృద్ధి చెందడం లేదని బహుజనుల ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టి, ఆత్మవిశ్వాసాన్ని నింపి తద్వారా బహుజనుల ఆత్మగౌరవ సాధనకై రాజ్యాధికారాన్ని సాధించడమే పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి లక్ష్యమని సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు అన్నారు.

ఈరోజు స్థానిక మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి,అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్ సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణ సదస్సు నిర్వహించారు.

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యురాలు గూడూరు సీతామహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ,ఆంధ్రరాష్ట్రంలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ నిర్మాణం జరపబోతున్నామని బీ.సి.,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ,కాపు,బలిజ మరియు సామాజిక అభ్యుదయవాదులను కలుపుకొని బహుజనుల ఐక్యత సాధించి స్వతంత్ర బహుజన ఆత్మగౌరవ ఉద్యమాన్ని నిర్మించబోతున్నామని ఈ ఉద్యమం అంతిమ లక్ష్యం బహుజనులకు రాజ్యాధికారమే అని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మిగతా 3లో..







### బహుజనుల ఆత్మగౌరవ సాధనే

## పూలే, అంబేద్కర్ రాజ్యాధికార సమితి లక్ష్యం



(మొదటిపేజీ తరువాయి)

ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు నమ్మి అప్పారావు, డాక్టర్ పరమశివన్, గంజి నరసింహారావు, శ్రీమతి డాక్టర్ రాజేశ్వరి, శ్రీమతి రమాదేవి, గురజాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర కమిటీ కన్వీనర్ గా డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, కో కన్వీనర్లుగా డాక్టర్ సీతామహాలక్ష్మి, డాక్టర్ పరమశివన్, సొంఠి నాగరాజు , నమ్మి అప్పారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా గురజాల శ్రీనివాసరావు ఎన్నికైనారు. జై పూలే,జై అంబేద్కర్ నినాదాలతో మార్మోగిన ఈ కార్యక్రమంలో చివరగా రాష్ట్ర కో కన్వీనర్ సొంఠి నాగరాజు వందన సమర్పణ చేశారు.

## తక్షణం ఫాస్టాగ్‌కు మళ్లాల్సిందే: నితిన్ గడ్కరీ

(మొదటిపేజీ తరువాయి)

విధానం ఫాస్టాగ్ పద్ధతిలో టోల్ ఫీజు చెల్లింపును 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఎలక్ట్రానిక్ పేమెంట్ పద్ధతి ఫాస్టాగ్‌లో టోల్ ఫీజు చెల్లించడం వల్ల వాహనాలు స్మూత్‌గా ముందుకు వెళ్లిపోతాయని, ట్రాఫిక్ జామ్ ఉండబోదని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఇంతకుముందు ఫాస్టాగ్ గడువును రెండు, మూడు సార్లు కేంద్రం పొడిగించిందని, ఇక ఎంతమాత్రం పొడిగించబోదని మీడియాతో అన్నారు.

ఇప్పటికే కొన్ని రూట్లలో వాహనాల ఫాస్టాగ్ రిజిస్ట్రేషన్ 90 శాతం పూర్తయిందని, పది శాతం మాత్రమే మిగిలి ఉందని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇంతకుముందు ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ వరకు ఉన్న ఫాస్టాగ్ రిజిస్ట్రేషన్ గడువును ఈ నెల 15 వరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది.

## పొగలు కక్కి.. ఈల్‌ను మింగేసిన చేప



చేపలు చాలా చూడ ముచ్చటగా ఉంటాయి. నీటితో అటూ ఇటూ ఈదుతూ కను విందు చేస్తుంటాయి. అందమైన ఆ చేపలను చూస్తే మనసుకు ఆహ్లాదం కలుగుతుంది. కానీ ఈ చేపను చూస్తే మీరు తొలిసారి భయపడతారు. వామ్మో.. ఇదేం చేప అని నోళ్లు వెళ్లబెట్టడం ఖాయం. అవును ఇది ఒళ్లు గగుర్పొడిచే వీడియో. ఓ పొడవాటి ఈల్ చేపను.. మరో చేప మింగే ప్రయత్నం చేసింది. పక్కాగా స్కెచ్ వేసి దాన్ని వేటాడింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాను ఒక ఊపు ఊపేస్తోంది. ఇలాంటి చేపను ఎప్పుడూ లేదని.. చేపలు కూడా ఇంత భయంకరంగా ఉంటాయా? అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఐఎఫ్ఎస్ అధికారి సుశాంత నంద ట్విటర్‌లో ఓ భయంకరమైన చేప వీడియోను షేర్ చేశారు. ఓ చేప ఒడ్డుకు చేరి.. బురద మడుగు వద్దకు వెళ్లింది. నీటిలో ఉండే నోటిపైకి ఎత్తి.. దట్టమైన పొగలు వదిలింది. ఎవరో సిగరెట్ తాగినట్లుగా.. రసాయన చర్య జరిగినట్లుగా..గుప్పు గుప్పుమని పొగలు వచ్చాయి. పొగలు వదిలిన తర్వాత ఆ చేప మెల్లగా నీటి లోపలికి మునిగి దాక్కుంది. అనంతరం బుదర మడుగులో నుంచి ఓ భారీ ఈల్ చేప మెల్లగా బయటకు వచ్చింది. పాములా ఉండే ఆ చేప మెల్లగా పాకుతూ నీటిలలో మూతిపెట్టింది. అప్పటికే కాచుకొని ఉన్న ఇంకో చేప.. దాన్ని పట్టుకునేందుకు ప్రయత్నించింది. కానీ ఈల్ తప్పించుకొని మళ్లీ లోపలికి వెళ్లిపోయింది. ఆ తర్వాత టక్కరి చేప మళ్లీ నీటిలో దాచుకుంది. కాసేపటికి ఈల్ మళ్లీ బయటకు వచ్చింది. ఈసారి ఎలాంటి పొరపాటు చేయకుండా.. అమాంత్ ఈల్‌ను నోట్లోకి లాగేసుకుంది. కానీ అది చాలా పొడవు ఉండే సరికి పూర్తిగా మింగలేక.. మళ్లీ బయటకు వదిలిపెట్టింది.

## కలపర్రు టోల్‌ప్లాజా వద్ద నిలిచి పోయిన వాహనాలు



**పశ్చిమగోదావరి, ప్రజాపాలన :** పాస్టాగ్ లేకుండా అనుమతించమంటూ కలపర్రు టోల్ ప్లాజా వద్ద వాహనాలను టోల్గేట్ సిబ్బంది నిలిపివేసంది. దీంతో కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. అయితే.. డబ్బులు కట్టించుకుని వాహనాలను పంపేయాలని టోల్‌గేట్ సిబ్బందితో వాహనదారులు వాగ్వాదానికి దిగారు. పెద్ద ఎత్తున టోల్ ప్లాజా క్యాష్ కౌంటర్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. అయినప్పటికీ టోల్‌గేట్ సిబ్బంది స్పందించలేదు.

# సంబంధం లేని విషయంపై అసత్య ప్రచారం: కొడాలి



**గుడివాడ, ప్రజాపాలన :** పంచాయతీ ఎన్నికల్లో తనకు సంబంధం లేని నియోజకవర్గంలోని ఒక గ్రామంలో వైకాపా మద్దతుదారు ఓడిపోతే కొన్ని మీడియాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. కృష్ణా జిల్లా గుడివాడ వైకాపా కార్యాలయంలో రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో సమావేశమై వారిని అభినందించారు. అనంతరం అక్కడ ఆయన మాట్లాడుతూ.. పామర్రు నియోజకవర్గంలోని యలమర్రు గ్రామంలో వైకాపా మద్దతుదారు ఓడిపోతే, అది తనకు ఎదురుదెబ్బ ఎలా అవుతుందని మంత్రి ప్రశ్నించారు. తాను, తన తండ్రి గుడివాడలోనే పుట్టామని.. తన సొంత ఊరు గుడివాడేనని స్పష్టం చేశారు. యలమర్రు గ్రామంలో తెదేపా మద్దతుదారులు ఎవరో, వైకాపా మద్దతుదారులు ఎవరో తనకు తెలియదన్నారు. యలమర్రు గ్రామంలో తాను ఎవరినైనా ఓటు అడిగానని నిరూపిస్తే రాజకీయాలు వదిలి రాష్ట్రం నుంచి వెళ్లిపోతానని కొడాలి నాని సవాల్ విసిరారు. గుడివాడ నియోజకవర్గంలో 58 పంచాయతీలకు గానూ 43 పంచాయతీలు వైకాపానే కైవసం చేసుకుందన్నారు.

## ఐక్య వేదిక వినుకొండ నూతన కమిటీ





**వినుకొండ. ప్రజాపాలన :** వినుకొండ పట్నంలోని SC ST BC MUSLIM మైనార్టీ ఐక్య వేదిక కార్యాలయంలో నూతన కమిటీ సభ్యుల నియామకాలను, పొనుగుపాటి పూర్ణ చంద్రరావు జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నియామక పత్రాలను అంద చేయడం జరిగింది. వినుకొండ నియోజకవర్గ మహిళ ఇంచార్జి ముదిన్న ఝాన్సీరాణి ని,... వినుకొండ పట్టణ అధ్యక్షురాలిగ బత్తుల శ్రీ దేవి ని..... సయ్యద్ సలీమున్ ని వినుకొండ పట్టణ వైస్ ప్రెసిడెంట్ గ....కుంచాల వీరాంజనేయులు వినుకొండ పట్టణ యూత్ ప్రెసిడెంట్ గాను,.. సముద్రాల జగదీశ్వరిని ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గ నియమించటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ SC ST BC MUSLIM. మైనార్టీ లు అందరు ఐక్యం గ ఉండి BR. అంబేడ్కర్ మన రాజ్యాంగము లో మనకు కల్పించిన హక్కుల కోసం పోరాడ వలసిన సమయం ఆసన్నమైందని, రాజ్యాధికారం సాధించుకొనే దిశగా అడుగులు వేయాలని, అందుకే ఐక్యమత్యం ఉండాలని చైతన్య పరచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాల్వలో పడి తల్లి మృతి.. కూతురు గల్లంతు..



**గుంతకల్లు (ప్రజాపాలన):** ప్రమాద వశాత్తూ హంద్రీనీవా కాల్వలో పడి తల్లి మృతి చెందింది. కూతురు గల్లంతయ్యింది. ఈ ఘటన గుంతకల్లులోని జి.కొట్టాల సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం సిఐటియు కాలనీలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ విజరు కుమార్, అతని భార్య జి.రత్నమ్మ (38), కూతురు దివ్య (20)ముగ్గురు ఆదివారం మధ్యాహ్నం బట్టలు ఉతుక్కోవడాని జి.కొట్టాల దారిలోని హంద్రీనీవా కాలువకు వెళ్లారు. బట్టలు ఉతుక్కుని ఒకరి వెనుక ఒకరు తల్లీ, కూతురు ఒకరి తర్వాత ఒకరు బయటకు వస్తున్నారు. ఇంతలో తల్లి కాలు జారి వెనక్కి పడిపోయింది. వెనుక ఉన్న కూతురు కూడా కాల్వలోకి పడిపోయింది. గట్టిగా కేకలు కూడా వేశారు. కాలువ గట్టు సమీపంలో ఉన్న భర్త వెంటనే కాలువలోకి దూకాడు. ఇద్దరినీ కాపాడేందుకు ప్రయత్నించాడు. కొంత దూరం వెళ్ళాక మరి కొందరు సాయంతో భార్యను గట్టుకు తీసుకొచ్చాడు. కుమార్తె గల్లంతయింది. వెంటనే భార్యను ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న సిఐటియు పట్టణ కార్యదర్శి మారుతిప్రసాద్, మరికొందరు ఆసుపత్రికి చేరుకుని ప్రమాద విషయాన్ని పోలీసులకు తెలియజేశారు.

## విశాఖ మద్దతు యాత్రను కర్నూలులో అడ్డుకున్న పోలీసులు..నాయకుల అరెస్టు..



**కర్నూల్, ప్రజాపాలన :** కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించొద్దంటూ కర్నూలు నుండి కడపకు మోటర్ బైక్ ర్యాలీని ఆదివారం నాడు పోలీసులు కర్నూల్లోని స్థానిక నంద్యాల చెక్‌పోస్టులో అడ్డుకున్నారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ఎస్.రాధాకఅష్ణ గౌస్ దేశారు, శ్రామిక మహిళా సంఘం జిల్లా నాయకురాలు పి.నిర్మల, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు జి రామన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, ప్రకాష్‌లను అరెస్ట్ చేసి మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల అక్రమ అరెస్టును ప్రజాసంఘాల నాయకులు ఖండించారు. అంతకు ముందు ఈ ర్యాలీని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు ఎం.ఎ. గఫూర్ ప్రారంభించారు. ఎఐబిఇఎ (బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్) నాయకులు నాగరాజు, రోజారమణి, సతీష్ రెడ్డి, యున్సురెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు రఘుబాబు, యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎల్లప్ప, హేమంత్ కుమార్, ఐలు (లాయర్స్ యూనియన్) నాయకులు ఎ. శ్రీనివాసులు, విజరు కె వి పి ఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్ బాబు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. రామకఅష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. వి. నారాయణ, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పి నిర్మల, మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు ప్రసాద్ శర్మ, రవీంద్ర రెడ్డి, ఖలీద్ అహ్మాద్ తదితరులు పాల్గని సంఘీభావం తెలిపారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ బల పరచిన అభ్యర్థిని గెలిపించాలి : వెంకటేశ్వర్లు




**పొన్నూరు, ప్రజాపాలన :** మార్చి 14 వ తేదీ న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా పిడిఎఫ్ బల పరచిన బొడ్డు నాగేశ్వరరావు ను గెలిపించాలని యూ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వరరావు కోరారు.ఆదివారం పొన్నూరు యూటీఫ్ కార్యాలయంలో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ప్రచార గోడ పత్రిక ఆవిష్కరించారు. బొడ్డు నాగేశ్వరరావు విజయానికి కృషి చేయాలని కోరారు.బొడ్డు నాగేశ్వరరావు గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పని చేశారన్నారు.ఆ కాలంలో ఉపాధ్యాయ సమస్యల తో పాటు ఉద్యోగ కార్మిక సమస్యలపై అనేక పోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు. అనేక పోరాటాలకు ,కార్యక్రమాలకు మద్దతు తెలిపారని వెంలటేశ్వరరావు గుర్తు చేశారు. అనేక సమస్యలపై శాసన మండలిలో వారి వాణి ని వినిపించారన్నారు. ప్రస్తుతం ఆయన విజయం సాధిస్తే అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగ, కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.కావున ఉపాధ్యాయ ఓటర్లు వారి గెలుపుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కే.నాగ మల్లేశ్వరరావు ,జిల్లా శాఖ మాజీ అధ్యక్షుడు షేక్.గౌస్ ,జిల్లా కార్యదర్శి పి.వి.శ్రీనివాసరావు ,పొన్నూరు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్.మౌలాలి ,కోశాధికారి పి.పూర్ణ చంద్రరావు ,కాకుమాను మండల శాఖ ప్రధాన కార్యదర్శి జీ. ఏసోబు ,డి.వి.ఎస్.ఎన్. వి.ప్రసాద్ ,కే. ఎస్. అర్. శర్మ ,పొన్నూరు మండల శాఖ కోశాధికారి ఎన్. హరి ప్రసన్న పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ముమ్మాటికీ ద్రోహమే : సినీనటుడు నారాయణమూర్తి



**విశాఖపట్నం, ప్రజాపాలన :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ముమ్మాటికీ ద్రోహమేనని సినీనటుడు ఆర్.నారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ పేరిట విశాఖలో కార్మిక సంఘాలు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మూర్తి మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని, దీన్ని కాపాడుకునేందుకు పార్టీలకతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీలన్నీ జెండాలు పక్కన పెట్టి విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణే ఏకైక అజెండాగా ముందుకు సాగాలని కోరారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా సిఎం జగన్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత జొన్నలగడ్డ కన్నుమూత



**శ్రీకాళహస్తి, ప్రజాపాలన :** చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ జాతీయ కలంకారీ కళాకారుడు జన్నలగడ్డ గుర్రప్పశెట్టి(75) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శ్రీకాళహస్తిలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కలంకారీలో విశిష్ట నైపుణ్యాలు ప్రదర్శించడంతో 2008లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చేతులమీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. శ్రీకాళహస్తిలో కలంకారీ వఅత్తిని మెరుగుపరిచి పలువురిని జాతీయస్థాయి కలంకారీ కళాకారులుగా తీర్చిదిద్దారు. శ్రీకాళహస్తిలో పద్మశ్రీ అవార్డు అందుకున్న ఏకైక వ్యక్తిగా గుర్రప్పశెట్టి గుర్తింపు పొందారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారి పీఠంలో 'శ్యామల నవరాత్రులు'



**రాజుపాలెం, ప్రజాపాలన :** గుంటూరు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని వెంకటపతికాలనీలోని శ్రీ శ్రీ నీలంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి పీఠంలో "శ్యామల నవరాత్రులు" సందర్భంగా "శ్రీ శ్రీ నీలంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారికి" విశేషంగా వివిధ రకాల పుష్పాలతో "కోటి పుష్పార్చన మహోత్సవ కార్యక్రమం" జరిగింది. ఈ కార్యక్రమం లో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీ నీలంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారిని అన్ని రకాల పూలతో అభిషేకించి అలంకరించడం జరిగింది. పీఠాధీశ్వరి మాతాజీ శ్యామలమ్మ గారు మరియు గురూజీ శ్రీ మధుసూదన రావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది.

## రెంటచింతలలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ లావు, ఎమ్మెల్యే పిన్నెల్లి





**మాచర్ల. ప్రజాపాలన :** మాచర్ల నియోజకవర్గం, రెంటచింతలలో జరిగిన పలు కార్యక్రమాల్లో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆదివారం రెంటచింతల మండలం, పాలువాయి జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన శోభిత అగ్రోస్ ప్రైవేట్ లిమిటెడ్ కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి స్టోరేజ్ ను ప్రారంభించి, స్టోరేజ్ లోపలి ఆవరనాన్ని పరిశీలించారు. మిర్చి వంటి పంటలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో స్టోరేజ్ యూనిట్ రైతులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. యూనిట్ నిర్వాహకులు కాయితి సైదా రెడ్డిని అభినందించారు. అనంతరం రెంటచింతలలో లో..నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ జిమ్ సెంటర్ ను ప్రారంభించారు. శారీరక మానసిక వికాసానికి వ్యాయామం దోహదపడుతుంది.. ప్రతి ఒక్కరూ జీవన ప్రయాణంలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. రెంటచింతల వార్త రిపోర్టర్ పూజల వెంకట్ కుమార్తె పుష్పాలంకణ కార్యక్రమంలో పాల్గొని.. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల వైసీపీ మండల ప్రెసిడెంట్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలకంటే అన్నదానం మిన్న





**కంచికచర్ల, ఫిబ్రవరి 14 (ప్రజాపాలన) :** అన్నం పరబ్రహ్మ స్వరూపం ఏది లోపించినా బతకగలం కానీ ఆహారం లోపిస్తే బతకలేమని శ్రీ మహాలక్ష్మి పోతురాజుల దేవా లయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు మండల పరిధి లోని కీసర గ్రామం లోని గల శ్రీ మహాలక్ష్మి పోతురా జుల సంవత్సర మహోత్సవ సందర్భంగా గత శుక్ర వారం హోమాలు శనివారం జల బిందెల తో ప్రత్యేక పూజలు అలాగే ఆఖరి రోజు అయిన ఆదివారం దేవాలయం నందు ఉత్సవ విగ్రహం ప్రతిష్ట గ్రామ మ హిళలతో పాల పొంగళ్ళు కార్యక్రమం గావించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మస్వరూపం ఏది లోపించినా బతకగలం కానీ ఆహారం లోపిస్తే బతకలేం దానాలాన్నింటి లోకి అన్నదానం మిన్నని అన్నదానాన్ని మించిన దా నం మరొకటి లేదన్నారు ఎందుకంటే ఏది దానంగా ఇ చ్చిన ఎంత ఇచ్చిన కూడా ఇంకా ఇంకా కావాలి అనిపిస్తుంది కానీ కానీ అన్నదానం చేస్తే మాత్రందానం తీ సుకున్నవారు ఇక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తా రున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరం.నరసమ్మ, ఉప సర్పంచ్ చలమల.ప్రభాకర్, పరిటాల. రామకోటేశ్వరరావు (రాము) పరిటాల. నుకఅర్జున్ రావు, వే ల్పుల.రమేష్, వేముల మహాలక్ష్మయ్య, యర్రగొల్ల రామకృష్ణ, కేబుల్ శ్రీనివాసరావు, శీంక.శ్రీనివాస రావు, కుక్కల.శ్రీనివాసరావు, కుక్కల.సాంబయ్య, రోశయ్య, అంగిరేకుల రాంబాబు, కానిస్టేబుల్ సునీల్, తాళ్లూరి. రాంబాబు,నాగబాబు, వీరభద్ర రావు, యర్రగొల్ల రామాంజనేయులు, రమేష్, మునగ. సురేష్, గ్రామ నాయకులు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అ నం తరం రెండు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.

## అమ్మ..ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయా?

– మహిళలను ఆరా తీసిన ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు



**రెంటచింతల.ప్రజాపాలన :** మహిళల ఆర్థిక పుష్టికి, వారి అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన... అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా వంటి పథకాల నిధులు అందుతున్నాయా అని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మహిళలను ఆరా తీశారు.

"ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ..రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు..ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారు. కుల, మత , పార్టీలకు అతీతంగా అర్హులందరూ లబ్ధి పొందాలన్నదే సీఎం ఆశయం అని ఎంపీ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అందుతున్నాయని, ప్రభుత్వం అందిస్తున్న నిధులతో మా కష్టాలు తీరుతున్నాయని.. మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. రెంటచింతలలో ఓ కార్యక్రమానికి వచ్చిన ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు.. మహిళలతో ప్రభుత్వ పథకాల గురించి సంభాషించారు.

## అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణానికి రు 10,000 విరాళం



**సత్తనపల్లి, ప్రజాపాలన :** అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం కోసం, జరుగుతున్న నిధి సమర్పణలో బాగంగా, సత్తెనపల్లి పట్టణంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త పెరుమాళ్ళ శివశంకర్ రు 10,000 వేల రూపాయలు సమర్పించారు, వారి తరుపున రసీదు అందుకొంటున్న శ్రీ అట్లూరి శ్రీరామ్,ఈ సందర్భంగా దాతకు హృదయ పూర్వక కృతజ్ఞతలు రామసేవకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేవకులు నలబోతు వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు, బొడాల సీతాదేవి, కట్టా శంకరరావు, తాడువాయి సురేష్,బుల్లా రాము, చలువాది హరికుమార్ లు.

## ఆటోలకు రోడ్డు భద్రతా స్టిక్కర్స్-రోడ్డు సేఫ్టీ ఎన్జీఓ



**నరసరావుపేట. ప్రజాపాలన :** 32వ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమీటీ నాన్ ఆఫీసీయో సభ్యులు మరియూ ప్రెసిడెంట్ రోడ్డు సేఫ్టీ ఎన్జీఓ ఆర్ కె దుర్గ పద్మజ వివిధ ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తీరు గురించి వివరించి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించి, వారి ఆటోలపై32వ జాతీయ రహదారిభద్రత నినాదం ఐన సడక్ సురక్షా జీవన్ రక్షా అనే స్టిక్కర్స్ ని ఆటో ల పై అంటించారు అనంతరం ఆటో డ్రైవర్లకు రోడ్డు సిగ్నల్ చార్ట్స్ అందజేశారు

ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సభ్యులు బాషా, కోటేశ్వరరావు ,వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా జయరాం బాధ్యతలు



**నందిగామ, ఫిబ్రవరి 14 ప్రజాపాలన :** నందిగామ మున్సి పల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జయరాం శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా క లిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ స్వల్ప గాయాలు



**రాజుపాలెం, ప్రజా పాలన :** రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలో శివారులో గల ప్రభుత్వ వైన్ షాప్ గల జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్ర గాయాలు స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఆర్టిసి బస్సు అతి వేగంగా దూసుకుని రావడమే ప్రమాదానికి దారితీసిందని ద్విచక్ర వాహనాన్ని డికొందని డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని స్థానికులు తెలిపారు.

## గ్రామాన్ని అభివృద్ధి పయనంలో నడిపిస్తా



**రాజుపాలెం, ప్రజాపాలన :** బలిజేపల్లి సర్పంచ్ అభ్యర్థి గౌతకట్ల జ్యోతి వ్యూహాతంకంగా విజయపథంలో దూసుకుపోతున్నారు ప్రత్యర్థులకు ఊహించని విధంగా గ్రామ అభవృద్ధి చేస్తానని ప్రజలలో నమ్మకం కల్పించారు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ కని విని ఎరుగని రీతలో గ్రామాన్ని అభివృద్ధి పయనంలో నడిపిస్తాన న్నారు ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకమగ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్నారు

## ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్న అశోక్



**రాజుపాలెం, ప్రజాపాలన :** మండల కేంద్రమైన రాజుపాలెం లో సర్పంచ్ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతుంది సర్పంచ్ అభ్యర్థి పులిబండ్ల అశోక్ ప్రత్యర్థులకు ఊహించని రీతిలో ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. వార్డులో ప్రచారానికి ప్రజలు బ్రమ్మరథము పడుతున్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తానని ఎలాంటి అవినీతి కి తావు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికలలో ఇచ్చిన హామీని నెల రోజులలలో నెరవేరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు,తను ఒక్కడి వాడిని కాదని అందరవడినని పార్టీలకు అతీతంగా అందరికీ పని చేస్తానని ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
MASTER KEY TV NEWS FOR EQUALITY

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**సోమవారం 15 ఫిబ్రవరి 2021**

# మనసున మనసై... బ్రతుకున బ్రతుకై

'మనసున మనసై... బ్రతుకున బ్రతుకై/ తోడొకరుండిన అదే భాగ్యము... అదే స్వర్గము...' అంటాడు మహాకవి శ్రీశ్రీ. జీవితంలో ప్రేమ అయినా, బాధ్యత అయినా... ఒకరికొకరు తోడుగా నిలిచినప్పుడే... ఆ ప్రేమ సార్థకమౌతుంది. పరిస్థితులు సానుకూలంగా వుండి, జీవన యానం సాఫీగా సాగుతున్నకాలం వేరు. సమాజం మొత్తం సంక్షుభిత దశలో వున్న కాలంలో ఈ ప్రేమను పదిలంగా నిలుపుకోగలగడం వేరు. 80 రోజులకు పైగా ఢిల్లీ సరిహద్దుల్లో, చలి, మంచు, వర్షం తట్టుకుంటూ... అనేక ఇబ్బందుల నెదుర్కొంటూ, పోలీసుల దాష్టీకాన్ని ఎదిరిస్తూ, పోరాడుతున్న యువకుడు ఈ రోజు తన ప్రేమను ఎలా వ్యక్తం చేస్తాడు? పట్టణంలో పనికోసం వలసవెళ్లిన యువకుడు.... అక్కడ పరిచయమైన అమ్మాయిని ప్రేమిస్తే, లాక్‌డౌన్ దెబ్బకి అనివార్యంగా తన గ్రామానికి రావాల్సి వస్తే... అక్కడ అమ్మాయి - ఇక్కడ అబ్బాయి... ఈ ప్రేమికుల రోజున ఏ రకంగా ఆలోచిస్తారు. వేర్వేరు మతాల వారు ఒకరినొకరు ఇష్టపడి, ప్రేమించుకుని పెళ్లి చేసుకోవాలనుకుంటే... లవ్ జిహాద్ పేరుతో వారి ప్రేమను చంపేయాలనుకుంటే... వారు తమ ప్రేమను ఎలా వ్యక్తీకరిస్తారు. ప్రేమించి, పెళ్లిచేసుకొని, పిల్లలు పుట్టిన తర్వాత... కరోనా సంక్షోభంలో భర్త నిరుద్యోగిగా మారితే, చేయడానికి పనుల్లేక, ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడితే... అదే సమయంలో... జీవితాంతం కలిసి వుండాలని, ప్రేమను పండించుకోవాలని చేసుకున్న బాసలు... నిలబెట్టుకోవాలంటే, ఆ భార్యాభర్తలిద్దరూ ఎలా స్పందిస్తారు. ఎవరైనాసరే... ఒకరికోసం ఒకరు... ఒకరికి తోడుగా ఇంకొకరు నిలవగలిగితే... అదే నిజమైన ప్రేమికులరోజు. ఇది కొత్త ప్రేమికులకే కాదు, వయసుతో నిమిత్తం లేకుండా అందరికీ వర్తిస్తుంది. ఎవరి ప్రేమ అయినా పరీక్షకు గురౌతుంది. వృద్ధాప్యంలో కూడా ఒకరికోసం ఒకరుగా వుండాలి. పరస్పర సహకరించుకోవాలి. అప్పుడే ప్రేమ గెలుస్తుంది. పోరాటం బతకడానికే కాదు... ప్రేమను కాపాడుకోవడానికీ అవసరమే. ఇది నేటి వాస్తవ చిత్రం. పోరాటం లేకుండా ప్రేమ వుండదు. అలాంటి ప్రేమ చిరకాలం సాగదు. 'లాహిరి లాహిరి లాహిరిలో' అని పాడుకుంటూ... నౌకాయానం చేస్తుంటే... మధ్యలో ఏ తుపానో వస్తే... ఇద్దరూ కలిసి పోరాడాల్సిందే. తుఫాను వచ్చింది కదాని... ఒకరినొకరు మధ్యలోనే వదిలేసి పోరుకదా! నావను ఒడ్డుకు చేర్చే ప్రయత్నం చేస్తారు. చేయిచేయీ కలిపి తుదివరకూ పోరాడతారు. ప్రస్తుతం సరళీకరణ విధానాలు, మోడీయిజం, మతతత్వం వంటివన్నీ కలిసి ప్రేమనావను చిన్నాభిన్నం చేస్తున్నాయి. ప్రేమనౌక సాఫీగా సాగకుండా అవరోధాలు కల్పిస్తున్నారు. దాడులు చేస్తున్నారు. ఈ ప్రేమ ప్రయాణం సాఫీగా సాగాలంటే... నావను కాపాడుకోవాలి... ప్రేమను నిలుపుకోవాలి. దాడిచేసే శక్తులపై పోరాటమూ చేయాలి. 'వాలంటైన్స్ డే' అంటే కేవలం పువ్వులివ్వడం, గిఫ్టులివ్వడమే కాదు... పోరాటంలో ఒకరికొకరు తోడుగా నిలవడం. ప్రేమంటే.. ఏ కష్టం లేకుండా... వాస్తవాలతో సంబంధం లేకుండా.... సినిమాల్లో చూపించినట్లుగా... ప్రేమ వుంటే బతికే యోచ్చు అనుకుంటే ఆచరణతో సంబంధంలేని ప్రేమ అవుతుంది. నిజమైన ప్రేమంటే... ఒక్కరోజున చెప్పుకునే, ఇచ్చుకునే కానుక కాదు. ఎటువంటి పరీక్షా సమయాల్లోనైనా ఒకరికొకరు తోడుగా నిలుస్తూ... ప్రేమను కాపాడుకుంటూ, ముందుకు సాగేది. అదే... ప్రేమికుల రోజున ఒకరికొకరు ఇచ్చుకునే ప్రేమకానుక. జెన్నీ– మార్క్స్ అలాంటి పెద్దకానుకనే ఇచ్చిపుచ్చుకున్నారు. 'డియర్ కార్ల్... నీతో ఎక్కడికైనా వస్తాను. నీకన్నా ముందే బయల్దేరి నీ దారుల్లో వున్న అడ్డంకుల్ని తొలగించి, నీకు మార్గం సుగమం చేస్తాను. అదే నా ఆశయం' అని కార్ల్‌మార్క్స్‌కి ఉత్తరం రాస్తుంది జెన్నీ. మార్క్స్ పట్ల అపారమైన గౌరవం, ఆకర్షణ జెన్నీకి ప్రేమగా మారితే, అతని ఒంటరితనంలో ప్రశాంతతనిచ్చే ఆసరాగా నిలిచింది జెన్నీ. ప్రేమంటే... అభిమానం, గౌరవం, ఆకర్షణ మాత్రమే కాదు... బాధ్యత అని, ఒకరి లక్ష్యానికి ఒకరు తోడుగా నిలవడం అని రుజువు చేసింది జెన్నీ. అలా పోరాటంలో నుంచి పుట్టిన ప్రేమ... తుదివరకూ పరిమళిస్తూనే వుంటుంది.

# హర్షించదగ్గ పరిణామం



భారత్–చైనాల మధ్య వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) వద్ద సరిహద్దు తగాదా మొదలై పది నెలలు కావస్తుండగా ఇరు దేశాలూ వివాదం తలెత్తిన ప్రాంతాల్లోవున్న తమ తమ దళాలను వెనక్కి పిలవాలని నిర్ణయించుకున్నాయి. ఈ విషయంలో ఒప్పందం కుదిరిందని గురువారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. వివాదాలపై పరస్పరం చర్చించుకోవటం, సామరస్యంగా పరిష్కరించుకోవటం మంచిదే. ఘర్షణ వాతావరణం దీర్ఘకాలం కొనసాగితే ఏదో ఒకరోజు అది కట్టుదాటే ప్రమాదం వుంటుంది. అయితే వైరి పక్షాలు హేతుబద్ధంగా వాదనలు వినిపించాలి. వాస్తవాలను అంగీకరించాలి. అప్పుడే ఆ చర్చలు ఫలవంతమవుతాయి. గత నెలలో అరుణాచల్ ప్రదేశ్‌కు అయిదు కిలోమీటర్ల దూరంలోని నిర్మానుష్య ప్రాంతాల్లో హఠాత్తుగా మూడు గ్రామాలు వెలిశాయి.

ఒకపక్క లద్దాఖ్‌లో రేగిన వివాదం గురించి అంతకు ఏడెనిమిది నెలల ముందు నుంచీ సైనిక కమాండర్ల స్థాయి చర్చలు జరుగుతున్నాయి. మన దేశం తన వాదనకు మద్దతుగా పాత, కొత్త ఉపగ్రహ ఛాయా చిత్రాలను చైనాకు ఇచ్చింది. ఇరు దేశాల విదేశాంగ మంత్రులు కూడా మాట్లాడుకున్నారు. అయినా చైనా వెనక్కు తగ్గిన దాఖలా కనబడలేదు. సరిగదా... రెచ్చ గొట్టేవిధంగా గ్రామాలే నిర్మించింది. పొరుగు దేశాన్ని రెచ్చగొట్టి, దాంతో గిల్లికజ్జాలు పెట్టు కోవాలన్న ఉద్దేశం తప్ప ఇందులో వేరే పరమార్థం కనబడదు. ఎందుకంటే చైనా ఆక్రమణలో వున్న ప్రాంతం... ప్రత్యేకించి కొత్తగా వెలిసిన గ్రామాలున్న ప్రాంతం సాధారణ జన జీవనానికి పనికొచ్చేది కాదు. దశాబ్దాలుగా అక్కడ లాంఛనంగా కొనసాగే సైనిక దళాల గస్తీ తప్ప మరేమీ లేదు.

3,440 కిలోమీటర్ల నిడివున్న ఎల్ఏసీ వద్ద ఇరు దేశాల మధ్యా ఇంతవరకూ సరిహద్దులు ఖరారు కాలేదు. అందుకే అక్కడక్కడ తమ దళాలను అవి వున్న చోటు నుంచి ముందుకు తోయటం... ఆ ప్రాంతం తనదేనని వాదనకు దిగటం చైనాకు అలవాటుగా మారింది. వెనక్కి వెళ్లాలని కోరినా కదలకపోవటం రివాజైంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ తీరువల్ల మనదైన 38,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతం ఇప్పుడు చైనా దురాక్రమణలో వున్నదని సైనిక నిపుణులు చెబుతున్నారు. ఇందుకు ప్రతిగా చైనా ఏకంగా తమకు చెందిన 90,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతం భారత్ స్వాధీనంలో వున్నదని చెప్పుకుంటోంది.

ఇరు దేశాల మధ్యా 1962లో జరిగిన యుద్ధం తర్వాత చాన్నాళ్లు దౌత్య, వాణిజ్య సంబంధాలు నిలిచిపోయాయి. పొరపొచ్చాలకు సరిహద్దు తగాదా కారణమన్న అభిప్రాయం అందరికీ కలుగుతున్నా, నిజానికి అంతకన్నా లోతైన సమస్యలున్నాయని తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఒకసారి అన్నారు. ఆసియాలో రెండూ రెండు పెద్ద దేశాలు కావటంతో... అంత ర్జాతీయంగా తమను అవతలి పక్షం అధిగమిస్తుందేమోనన్న శంకతోనే చైనా ఈ వృథా వివాదాన్ని పదే పదే తెరపైకి తెస్తోందని ఆయన అభిప్రాయం. ఏమైతేనేం చైనాలో డెంగ్ జియావో పెంగ్ పెత్తనం వచ్చాక రెండు దేశాల మధ్యా స్నేహపూర్వక భేటీలుగా మొదలై దౌత్య సంబంధాల వరకూ వచ్చాయి. వివాదాలను ఒకపక్క చర్చించుకుంటూనే, వాటి పర్యవసానాలతో సంబంధం లేకుండా వాణిజ్య సంబంధాలను నెలకొల్పుకుందామన్న ప్రతిపాదన చైనాయే చేసింది.

అందుకు మన దేశం కూడా అంగీకరించింది. వాణిజ్య, ద్వైపాక్షిక సంబంధాలు పెరగవలసినంతగా పెరగకపోయినా క్రమేపీ మెరుగుపడుతున్న సూచనలైతే కనబడేవి. ప్రధాని నరేంద్ర మోదీ వచ్చాక చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ రెండుసార్లు ఇక్కడికి రావటం, మోదీ అక్కడకు వెళ్లటం జరిగాయి. బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్(బీఆర్ఐ) పేరిట బృహత్తరమైన ఆధునిక సిల్క్ రూట్‌ను నిర్మించి సెంట్రల్ ఆసియా, యూరప్, ఆఫ్రికాలతో పటిష్టమైన వాణిజ్య బంధాన్ని ఏర్పర్చుకోవాలన్న చైనా ప్రతిపాదనకు మన దేశం పెద్దగా సుముఖత చూపలేదు. బీఆర్ఐలో భాగంగా నిర్మించ తలపెట్టిన చైనా%--%పాక్ ఆర్థిక కారిడార్ ప్రాజెక్టులో ఆక్రమిత కశ్మీర్ భూభాగం వుండటం అందుకు ఒక కారణం. మరోపక్క అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో మన దేశానికి బల పడుతున్న బంధం... దాని పర్యవసానంగా రూపుదిద్దుకుంటున్న క్వాడ్ తనకు వ్యతిరేకంగా ఎక్కు పెట్టిందే నన్న శంక చైనాకుంది. వీటన్నిటివల్లా సరిహద్దుల్లో మనల్ని చికాకు పరిచేందుకు చైనా ప్రయత్నించింది. ఏమైతేనేం ఇరు దేశాల మధ్యా ఇప్పటికి ఎనిమిది దఫాలు చర్చలు జరిగాయి. గతంలో వేరే దేశాలతో వున్న తగాదాల విషయంలో వ్యవహరించిన తీరుకు భిన్నంగా చైనా వెనక్కి తగ్గటం సంతోషించదగ్గదే.


అయితే గత అనుభవాలరీత్యా మన దేశం జాగ్రత్తగా వ్యవహరించక తప్పదు. నిరుడు జూన్‌లో ఎల్ఏసీ వద్ద గల్వాన్ లోయలో చొరబడి, ఆ తర్వాత రెండు పక్షాలూ వెనక్కి తగ్గాలన్న అవగాహన కుదిరాక హఠాత్తుగా దాడికి తెగబడి కల్నల్ సంతోష్‌బాబుతో సహా 20 మంది భారత జవాన్ల ప్రాణాలు బలితీసుకున్న ఉదంతాన్ని మరిచిపోలేం. ప్యాంగాంగ్ సో సరస్సు ప్రాంతం నుంచి బలగాల ఉపసంహరణ సజావుగా ముగిసి, అక్కడ ఉద్రిక్తతలు సడలాలని కోరుకుంటూనే సమస్యాత్మకంగా వున్న ఇతర ప్రాంతాల విషయంలో కూడా చర్చలు ఫలించి, సాధ్యమైనంత త్వరగా యథాపూర్వ స్థితి ఏర్పడాలని ఆశించాలి. ఈ మొత్తం వ్యవహారంలో చైనా తన తీరు తెన్నులను సమీక్షించుకుని లోటుపాట్లను సరిదిద్దుకోవాలి.

**సంధ్య అలిప్త..**

## "మనసు దాచిన పదాలు"

నా గుండెని గుడిగ చేసి ఆ గుడిలో నిన్నే దేవతగా మలిచి నా ఆత్మని దీపంలా చేసి నా గుండె చప్పుడుని గుడి గంటలా మ్రోగిస్తూ నీ ముందు నే సాగిలపడిన...నీ ప్రేమకై...

Sent from RK Bitla



కవిత వ్రాయడానికి కవి కానక్కరలేదు....మనసుకు నచ్చిన పదాల అల్లిక చాలు. మనసు కవులు/ కవయిత్రులు మీ మనసుకు తట్టిన ఆలోచనలను కవితగా మలచి పంపించండి.

"ప్రజాపాలన పత్రిక" మనసు కవితలను ప్రచురిస్తుంది.

7 pm లోపు వచ్చేవి రేపటికి ప్రచురణ.

The Best One is Rewarded

Send to

sandhya.n.ipr@gmail.com

# డబ్ల్యూహెచ్ఓ అరకొర నివేదిక



ప్రపంచాన్ని ఏడాదిపాటు ఊపిరాడకుండా చేసిన కరోనా వైరస్ మహమ్మారి పుట్టుపూర్వోత్తరాలు వెలికితీయటంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) స్పష్టమైన విజయం సాధించలేక పోయింది. అయితే అది చైనాలోని వుహాన్ ప్రయోగ శాల నుంచి లీకై వుండకపోవచ్చని మాత్రం తెలిపింది. డబ్ల్యూహెచ్ఓ శాస్త్రవేత్తల బృందం పది పన్నెండు రోజులు చైనాలో పర్యటించి వచ్చాక ఈ నివేదిక వెలువరించింది. వారిని అనుమతించే విషయంలో చాన్నాళ్లు విముఖత ప్రదర్శించిన చైనా... నివేదిక వచ్చాక మాత్రం ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతోంది. ఏ రకమైన అడ్డంకులు కల్పించకుండా, మొదటే శాస్త్రవేత్తలను ఆహ్వానించివుంటే ఈ ఆనందం ఇప్పుడు మరిన్ని రెట్లుండేదేమో! నిజానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పుడిచ్చిన నివేదిక ప్రాథమికమైనదే. పూర్తి స్థాయి దర్యాప్తు జరగాలంటే నెలలు, సంవత్సరాలు పట్టొచ్చు.

ఇంతకూ నివేదిక ఏం చెప్పింది? కరోనా వైరస్ జంతువులనుంచి గానీ, శీతలీకరించిన ఆహార ఉత్పత్తులనుంచిగానీ వ్యాప్తి చెంది వుండొచ్చని వివరించింది. అలాంటి ఉత్పత్తులు వెలుపలి దేశాలనుంచి చైనాకు వచ్చివుండొచ్చని కూడా అభిప్రాయపడింది. కరోనా జాడలు కనబడిన తొలినాళ్లలో ఏం జరిగిందో గుర్తుతెచ్చుకోవాలి. వుహాన్‌లో తొలి కరోనా వైరస్ కేసులు 2019 డిసెంబర్ 12 - 29 మధ్య బయటపడ్డాయి. ఈ కేసుల గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థకు చైనా ఆ నెల 31న మాత్రమే తెలియజేసింది. వుహాన్‌లో నిరుడు జనవరి 23న లాక్‌డౌన్ అమలు చేయడం ప్రారంభించిననాటికే ఆ వైరస్ జపాన్, దక్షిణ కొరియా, థాయ్‌లాండ్, హాంకాంగ్, మెక్సికో, సౌదీ అరేబియా, అమెరికాలకు వ్యాపించింది. కరోనా తీవ్రత గ్రహించలేక చైనా మొదట్లో కొన్ని తప్పులు చేసిందని సరిపెట్టుకోవచ్చు. అలా మన దేశంతోపాటు అమెరికా తదితరచోట్లకూడా జరిగాయి. కానీ చైనాలో జరిగినవి కేవలం తప్పులు మాత్రమే కాదు... ఆ వైరస్ వైనాన్ని కప్పెట్టడానికి ప్రయత్నించారన్న సంగతి గుర్తుంచుకోవాలి. సార్స్‌ని పోలిన వైరస్ జనం ప్రాణాలు తోడేస్తున్న దని తొలిసారి గ్రహించి సహచరులకు చెప్పటంతోపాటు సామాజిక మాధ్యమాల ద్వారా అందరినీ అప్రమత్తం చేసిన వైద్యుడు డాక్టర్ లీ వెన్‌లియాంగ్‌కు పోలీసుల నుంచి ఎదురైన వేధింపులు అన్నీ ఇన్నీ కాదు. ప్రశ్నించే పేరుతో గంటలకొద్దీ నిర్బంధించి, వదంతులు వ్యాపింపజేస్తే వైద్య పట్టా రద్దు చేయటంతోపాటు శిక్షపడేలా చూస్తామని హెచ్చరించారు. చివరకు ఆ వ్యాధిగ్రస్తులకు చికిత్స చేస్తూ ఆ క్రమంలోనే తానూ బాధితుడిగా మారి నిరుడు ఫిబ్రవరి 7న ఆ వైద్యుడు కన్నుమూశాడు.

ఆ తర్వాతైనా చైనా తన ధోరణి మార్చుకుని వుంటే బాగుండేది. కానీ అది తప్పులు మీద తప్పులు చేస్తూ పోయింది. తమ దేశం నుంచి వచ్చే విమానాలను అనుమతించరాదని అమెరికా, యూరోప్ దేశాలు నిర్ణయించినప్పుడు అది విరుచుకుపడింది.

తాము తీసుకుంటున్న ముందు జాగ్రత్తలేమిటో చెప్పలేదు. ప్రజారోగ్య వ్యవస్థను కదిలించి, పటిష్టమైన చర్యలు తీసుకోవటం, ఆ అనుభవాలను ప్రపంచ దేశాలతో పంచుకుంటూ, వాటితో కలిసి పనిచేయటానికి ప్రయత్నించటం వంటివి చేస్తే చైనాపై నింద పడేది కాదు. అలా చేయలేదు సరిగదా వైరస్ తీవ్రతనూ, వేగంగా వ్యాప్తిచెందే తీరునూ వెల్లడించి అప్రమత్తం చేయడానికి సిద్ధపడలేదు. తాను మరోసారి అధ్యక్షుడిగా ఎన్నిక కాకుండా ఆపటానికే చైనా ఈ వైరస్‌ను సృష్టించిందని డోనాల్డ్ ట్రంప్ ప్రచారం చేస్తే...అది అమెరికా ప్రయోగశాల సృష్టి అని చైనా మీడియా లంకించుకుంది. అసలు ప్రతి దేశంలోనూ జీవశాస్త్ర ప్రయోగశాలలను ఏర్పాటు చేయాల్సిన అవసరం అమెరికాకు ఎందుకొచ్చిందని చైనా వ్యాధి నియంత్రణ కేంద్రాల చీఫ్ జెంగ్ గుయాంగ్ కొత్త వాదన లేవనెత్తారు. డబ్ల్యూహెచ్ఓ బృందం వస్తామన్నప్పుడు కూడా దాన్ని అనుమతించటానికి చైనా వెనకాడింది. ఇప్పుడైనా ఎన్నో పరిమితుల మధ్య శాస్త్రవేత్తలు దర్యాప్తు చేయాల్సివచ్చింది. నిరుడు అక్టోబర్‌లో తొలిసారి ప్రపంచ ఆరోగ్య సంస్థతో ఆన్‌లైన్ భేటీకి చైనా సిద్ధపడింది. ఆ తర్వాత జనవరి వరకూ ఆ సంస్థ శాస్త్రవేత్తలను ఆన్‌లైన్‌లో కలిసే విషయంలో తాత్సారం చేసింది. చివరకు గత నెల రెండోవారంలో శాస్త్రవేత్తలను దేశంలోకి అనుమతించగా వారు క్వారంటైన్ లాంఛనాలు పూర్తి చేసుకుని 28న దర్యాప్తు ప్రారంభించారు. ఇన్నాళ్లయ్యాక, అంతా సర్దుకున్నాక వారు వెలికితీసేది పెద్దగా లేకపోవచ్చు. అలాగని వైరస్‌కు చైనాయే కారణమని నిందించటం కూడా తొందరపాటే అవుతుంది. ట్రంప్ చైనా వైరస్ అంటూ ప్రచారం చేస్తున్నప్పుడే, ఆయనకు ప్రపంచం నలుమూలలనుంచీ నిఘా నివేదికలు రోజూ అందించే జాతీయ ఇంటెలిజెన్స్ విభాగం డైరెక్టర్ కార్యాలయం అది వుహాన్ ప్రయోగశాల సృష్టి కాదని స్పష్టంగా చెప్పింది.

శాస్త్రవేత్తలు వుహాన్‌లో 2019 సంవత్సరంలో జబ్బుపడిన వేలాదిమందినుంచి సేకరించి వుంచిన నమూనాలను పరిశీలించారు. డిసెంబర్‌కు ముందు అక్కడ దాదాపుగా వ్యాధి జాడలేదన్న నిర్ణయానికొచ్చారు. అలాగే గబ్బిలాల నుంచి మనుషులకు వ్యాప్తి చెందివుండొచ్చన్న అంచనా విషయంలోనూ ఎలాంటి ఆధారాలూ లభించలేదు. అయితే మరిన్ని దేశాల్లో, మరిన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తే తప్ప నిజాలేమిటో తెలిసే అవకాశం లేదు. చైనా తనకు అలవాటైన గోప్యతను కాస్త సడలించుకుని, సహకరించివుంటే...ముందే శాస్త్రవేత్తలను అనుమతించివుంటే ప్రపంచానికెంతో మేలు జరిగేది. చైనాపై వున్న నిందలు పటాపంచలయ్యేవి.

# సెయింట్ ఆన్స్‌లో ముగిసిన గేట్ పరీక్షలు



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి చీరాలలో అదివారంతో విజయవంతముగా గేట్ 2021 పరీక్షలు ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి బొంబాయి ఆధ్వర్యములో నిర్వహిస్తున్న గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్) – 2021 పరీక్షలను తమ కళాశాలలోని టిసియస్ ఐయాన్ సెంటర్ నందు ఆన్ లైన్ పద్ధతిలో నిర్వహించమన్నారు. ఈ పరీక్షలకు పరిశీలకులుగా ఐఐటి మద్రాసు నుంచి ఎస్ శ్రీనివాస్, ముత్తు విచ్చేశారన్నారు. ఈ రోజు ఉదయం 91 మంది విద్యార్థులకు గాను 77 విద్యార్థులు, సాయంత్రం 91 మందికి గాను 81 మంది హజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలకు ప్రిసైడింగ్ ఆఫీసరుగా డాక్టర్ పి రవికుమార్, డెప్యూటి ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా డాక్టర్ ఎస్విడి అనిల్ కుమార్ వ్యవహరిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజి ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతి



**నరసరావుపేట. ప్రజాపాలన :** పిసిసి అధ్యక్షుడు సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలో వుమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము మాజీ ముఖ్య మంత్రి,మాజీ కేంద్ర మంత్రి,ఏఐసిసి మాజీ అధ్యక్షులు దామోదరం సంజీవయ్య శత జయంతి వేడుకలు ఘనముగా నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ జిల్లా లో పెదపాడు అను గ్రామములో 1921 లో ఫిబ్రవరి 14 వ తేదీన పేద దళిత కుటుంబములో జన్మించారు అని వారు అనేక శ్రమలు పడి విద్యను అభ్యసించి మద్రాసు హైకోర్టు లో న్యాయవాది గా చేస్తూ వుమ్మడి మద్రాసు రాష్ట్రములో మంత్రిగా చేసి ఆంధ్ర ప్రదేశ్ కు అతి చిన్న వయస్సులో ముఖ్యమంత్రి అయిన గొప్ప మేధావి అని తదుపరి కేంద్ర ము లో కార్మికశాఖ మంత్రిగా ఆనేక పథకాలు రూపకల్పన చేసి కార్మిక బాంధవుడిగా పేరు తెచ్చు కున్న మహా నాయకుడు వారి లాంటి నిస్వార్థ వ్యక్తులు నాయకత్వము చేసిన కాంగ్రెస్ పార్టీలో మనము పని చెయ్యడము మన అదృష్టం అని , కాంగ్రెస్ పార్టీ మాత్రమే కుల మతాలకు అతీతంగా గొప్ప నాయకులను తయారు చేయగలదని అన్నారు వారి ఆశయాలను ఆచరణలో పెట్టి కాంగ్రెస్ పార్టీ నీ ముందుకు తీసుకుని వెళ్ళాలని ఈ సందర్భంగా కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీదా కృష్ణా ,అర్.శ్రీనివాసరావు,నాగేంద్ర, రమేశ్,బాషా దేవానంద్,కొండలు,కాసియ్య పాల్గొని సంజీవయ్య కి నివాళులు అర్పించారు.

# ఫ్లెక్సీల రగడ



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14 (ప్రజాపాలన) :** జగ్గయ్యపేట ప ట్టణంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంబంధించిన ఫ్లెక్సీ లను రాత్రి కొంతమంది దుండగులు చింపడం జరిగిం ది, వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జగ్గ య్యపేట సబ్ ఇన్స్పెక్టర్ రామారావు కి పిర్యాదు చేస్తున్న పట్టణ వైసీపీ ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రభా కర్,ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణంలో కొంతమంది దుండగులు కావాలని ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని గొడవలు చేసి అలజడి సృష్టించి రాజకీయ లబ్ది కోసం పాకులాడుతున్నారు అని, ఇటు వంటి చర్యలు తప్పకుండా ఖండించాలని, బయటకు శాంతి లోపల ఆశాంతి,దౌర్జన్యంతో పట్టణానికి చెడ్డ పేరు తేవాలని చూస్తున్న వారిని చట్టపరమైన తప్పకుండావారికిబుద్ధిచెప్పుతామనిఅన్నారు,ఈకార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల్లా గోపాల్ ,వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.






# గుంటూరు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో విజయభేరి మోగించిన వైసీపీ

- టీడీపీ పంచాయతీ లలో వైసీపీ జెండా.
- పేట నియోజకవర్గంలో కనపడని తెదేపా
- 49 స్థానాలకు 47 స్థానాలు వైయస్సార్ కాంగ్రెస్ కైవసం.
- ప్రతిపక్షాలకు సరైన సమాధానం చెప్పిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.

**నరసరావుపేట. ప్రజాపాలన :** గుంటూరు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు విజయ ఢంకా మోగించారు ,49 పంచాయతీ స్థానాలకు 47 పంచాయతీ సర్పంచ్ లు స్థానాలు గెలుచుకున్న వైసీపీ శ్రేణులు. ఈ సందర్భంగా గా నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతిపక్ష నాయకులు వైసీపీకి ఎన్నికలంటే భయమని ప్రచారం నిర్వహించారని ఇప్పుడు ఎన్నికల అయిపోయిన తర్వాత తెలుగుదేశం నాయకులు కనపడకుండా పోయారని అన్నారు . రాష్ట్రం మొత్తం 80% స్థానాలను వైసిపి గెలుచుకొని విజయం సాధించిందని అన్నారు. ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని నమ్ముతున్నారని ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందటం వలనే ఎన్నికలలో విజయము సాధించామని అన్నారు. ప్రతి కుటుంబానికి రెండు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. నవరత్నాల పథకాలలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అమ్మ వడి, వైయస్సార్ చేయూత, డ్వాక్రా రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. నియోజకవర్గంలో 26 గ్రామాలు ఏకగ్రీవం అయ్యాయని 21 గ్రామలలో ఎన్నికలు జరిగాయని, వాటిలో ఒకటి టిడిపి, జనసేన ఒకటి గెలిచారని అన్నారు. నియోజకవర్గంలో ఏడు తెలుగుదేశం గ్రామాలలో వై ఎస్ ఆర్ సి పి ఘన విజయం సాధించిందని అన్నారు. ఎన్నికలలో ఎక్కడ అధికారం దుర్వినియోగం చేయకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించామని అన్నారు.
గుంటూరు కలెక్టర్, ఎస్పీ నరసరావుపేట సబ్ కలెక్టర్, పోలీస్ సిబ్బందికి, అధికారులకు , మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నికల వచ్చాయంటే గందరగోళం పరిస్థితులు నెలకొంటాయని ఇప్పుడు మా ప్రభుత్వం లో ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకున్నార ని అన్నారు. జిల్లా లో ఎక్కడలేని విధంగా నరసరావుపేట నియోజకవర్గంలో 47 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నామని అన్నారు. రానున్న జెడ్ పి టి సి, ఎంపీటీసీ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఏ క్షణంలో ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం- కర్లపాటి



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14 (ప్రజాపాలన) :** ప్రజల భాగస్వా మ్యంతోనే త్వరితగతిన అభివృద్ధి సాధ్యపడుతుందని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ఆదివారం తన కార్యాలయం నుండి నిర్వహించిన స్వచ్ఛభారత్ వర్చువల్ సమావేశంలో పాల్గొని ప్రసం గించారు. కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అం డ్ అర్బన్ ఎఫైర్స్ పిలుపుమేరకు మూడు మాసాల పాటు దేశ వ్యాప్తంగా జరిగే ఐఈసి క్యాంపెయిన్ కు శ్రీ కారం చుట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బోస్ మాట్లాడుతూ స్వచ్ఛత సంకల్ప దేష్కా,.హర్ రవి వార్ విశేష్ ఈ రెండు థీమ్స్ ద్వారా ప్రజల, స్వ చ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో స్వచ్ఛభార త్ కార్యక్రమాలను మున్సిపల్ పరిధిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఎన్విరాన్మెంట్ ఇంజనీర్లు తమ తమ పరిధిలో బల్క్ వేస్ట్ ప్రొడ్యూసర్స్ ని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ వి వి రావు, దాసరి ఇమ్మానియేల్, వివిధ వార్డుల కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు తో పాటు రాయ దుర్గం మున్సిపాలిటీ చెందిన సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌కి ఘన సన్మానం



**కంచికచర్ల, ప్రజాపాలన :** కంచికచర్ల పంచాయతీ సర్పంచ్ గా వేల్పుల సునీత శ్రీనివాసరావు 8 వ వార్డు సభ్యులుగా, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ను 8వ వార్డు ప్రజలు మరియు దేవిరెడ్డీ శ్రీనివాసరావు 324 ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. ముందుగా 8వ వార్డు మహిళలు పెద్ద సంఖ్యలో పోల్గొని హారతులు పట్టి కుంకుమ తిలకం దిద్ది పెద్ద ఎత్తునస్వాగతంపలికారు. సర్పంచి ఉపసర్పంచ్ లను పుష్పగుచ్ఛం ఇచ్చి శాలు వాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావే శానికి అధ్యక్షత వహించిన పెద్ద మళ్ళ భద్రయ్య, ము ఖ్య అతిథిలుగా విచ్చేసిన సొసైటీ ఛైర్పర్సన్ కాలవ పెద్ద బాబు మాట్లాడుతూ గ్రామంలో ముఖ్యంగా డ్రై నేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని మంచినీటి సర ఫరా సమస్య ఉన్నాయని తెలిపారు. సీనియర్ వైసిపి నాయకులు నన్నపనేని నరసింహారావు మాట్లాడుతూ గ్రామ సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు స హకారంతో గ్రామంలో అభివృద్ధి పనులను చేయాల న్నారు. నంబూరి పెద్దబాబు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరిస్తు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూ డాలని తెలియజేశారు. సర్పంచి వేల్పుల సునీత శ్రీనివాసరావు మాట్లాడుతూ శాసనసభ్యులు ఆశీ స్సుల తో పట్టణ అభివృద్ధికి పాటుపడతమని కులమతాలకు పార్టీ లకు అతీతంగా అందరను కలుపుకుని సం క్షేమ పథకాలు అందేలా ముందుకు సాగుతామని తె లిపారు. ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు కంచికచర్ల పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు అత్య ధిక మెజార్టీతో గెలిచి శాసనసభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మొండితోక అరుణ్ కుమారులకు బ హుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అరుణ్ కుమార్ సహాయం సహకారాలతో కంచికచర్ల పట్టణాన్ని అభి వృద్ధి చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాయని, ముఖ్యమం త్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వలే ధైర్యం గా ఓ ట్లు అడిగే పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. ఆయణ సంక్షేమ పథకాలే మమ్ములను గెలిపించాయని 30 సంవత్సరాలు ఏకాదాటిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అనే అని తెలియజేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే రాష్ట్ర అరుణ్ కుమార్ సొసైటీ ఛై ర్పర్సన్ కాలవ పెద్ద బాబు నన్నపనేని నరసింహా రా వు నంబూరి పెద్ద బాబు దేవి రెడ్డి కుమారి శ్రీని వా స రావు, మరియు నాకు అండగా నిలిచిన దేవి రెడ్డి శ్రీని వాసరావు 324 కు,8వ వార్డు ఓట్టర్లులకు ప్రత్యేక అభి నందనలు, తెలియజేశారు.

# నల్లగార్లపాడు అభివృద్దే లక్ష్యంగా కృషిచేస్తా : సర్పంచ్ కట్టా రాజేశ్వరి





**రొంపిచర్ల, ప్రజాపాలన :** నల్లగార్లపాడు అభివృద్దే లక్ష్యంగా కృషిచేస్తానని నల్లగార్లపాడు గ్రామ సర్పంచ్ కట్టా రాజేశ్వరి అన్నారు. ఆదివారం గ్రామంలోని అన్ని వార్డులకు తిరిగి తమ గెలుపుకు అమితంగా కృషిచేసిన గ్రామ ప్రజలకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని తెలిపారు. అనంతరం అంబేద్కర్ కాలనీ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం కాలనీ వాసులు నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనిన అనంతరం నరసరావుపేట ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని నరసరావుపేటలోని వైస్సార్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తరువాత నల్లగార్లపాడులో జరిగిన సమావేశంలో రాజేశ్వరి మాట్లాడుతూ తమ కుటుంబం ఇప్పటికే రెండు తరాలుగా గ్రామ సర్పంచ్ లుగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషిచేశారని వారి బాటలోనే గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్సార్ సీపీ నాయకులు డి. చంద్రారెడ్డి,మస్తాన్ రెడ్డి,అంకిరెడ్డి,నాగిరెడ్డి,కొండలు,రమణారెడ్డి,,వెంకట్రావ్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే



**కర్నూలు, ప్రజాపాలన :** వెల్దుర్తి మండలం మాదాపురం వద్ద రోడ్డుప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. ఆదివారం ఆయన కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... మదనపల్లి నుంచి అజ్మీర్ దర్గా సందర్శన కోసం వెళుతూ ఒకే కుటుంబానికి చెందిన 14 మంది మృతి చెందడం బాధాకరమన్నారు. ఘటన జరిగిన విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడానని తెలిపారు. రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు.

# ప్రైవేటీకరణను అడ్డుకున్న చరిత్ర వైఎస్ కుటుంబానిది'

**విశాఖ, ప్రజాపాలన :** రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు పరం కాకుండా అడ్డుకున్న చరిత్ర వైఎస్ కుటుంబానిదని, వైజాగ్‌లో జింక్, షిప్ యార్డులను కాపాడిన ఘనత దివంగత నేత రాజశేఖర్ రెడ్డిదేనని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. వైఎస్ హయాంలో స్టీల్ ప్లాంట్ విస్తరణకు అంకురార్పణ జరిగిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విశాఖ స్టీల్స్‌ను కాపాడుకునేందుకు కార్మికులంతా ఏకమై ఉక్కు సంకల్పంతో ఉద్యమం చేస్తుంటే నారా లోకేష్ అసందర్భ ప్రేలాపన చేస్తున్నాడంటూ ధ్వజమెత్తారు. టీడీపీ శిబిరానికి వెళ్ళిన లోకేష్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో వున్న కార్మికుల దీక్షలు కనిపించ లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉండగానే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు బీజం పడిందని, ఈ విషయాన్ని 2014 జూలై 14వ తేదీన పత్రికలు రాశా యని సాక్షాధారాలతో బహిర్గతం చేశారు.

# పీరంపల్లి గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషి







## నల్ల బండ రాతి నేలలో జీవం పోసుకున్న 600 మొక్కలు

## 10 లక్షల జిపి నిధులతో సిసి రోడ్ల నిర్మాణం

## గ్రామ సర్పంచ్ ఎల్లన్నోల్ల జయమ్మ నరేందర్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 ( ప్రజాపాలన ) : గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే బలమైన సంకల్పబలం ఉంది. సంకల్పబలానికి తోడుగా నిధులు కూడా వస్తున్నాయి. గ్రామాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి బాటలు వేసుకున్నారు. అనుకున్న కార్యాన్ని దైవమే చేపట్టినట్లుగా పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాభివృద్ధికి నిధులు నెలనెలా వస్తున్నాయి. గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులతో ప్రభుత్వం అప్పగించిన పనులలో పురోగతి సాధిస్తున్నది.

గ్రామాభివృద్ధికి చేపట్టిన పనులు :

ప్రభుత్వం సూచించిన కంపోస్ట్ షెడ్, డంపింగ్ యార్డు, పెంట కుప్పల తొలగింపు, గ్రామాంతర్గత ప్రధాన రోడ్డుకు ఎర్ర మట్టి పోయడం, రోడ్లపై వర్షపు నీరు నిలువకుండా కాంక్రీట్, మొరం పోయడం, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను, పాడుబడిన గోడలను తొలగించడం, పారిశుధ్యం పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారు.

మురికి కాలువల శుభ్రత :

గ్రామాంతర్గత మురికి కాలువ పూర్తిగా పూడుకున్న దానిని జేసిబితో శుభ్రం చేయించారు. మురికి నీరు, వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉండేది. బందెన్నోల్ల రంగారెడ్డి ఇంటి నుండి సోలార్ ప్లాంటింగ్ వరకు ఉన్న మురికి కాలును జేసిబితో శుభ్రం చేయించడం వలన మురికి నీరు సాఫీగా ప్రవహిస్తుంది.

10 లక్షల జిపి విధులతో సిసి రోడ్ల నిర్మాణం :

బందెన్నోల్ల ముకుంద్ రెడ్డి ఇంటి నుండి మన్మరి మల్లయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. 150 మీటర్ల పొడవు గల రోడ్డును 5 లక్షల జిపి విధులతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఎస్సీ కాలనీలోని బాగన్నోల్ల అంజయ్య ఇంటి నుండి గోపమోల్ల బందయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యింది. 150 మీటర్ల పొడవు గల రోడ్డును 5 లక్షల జిపి నిధులతో పూర్తి చేశారు.

ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం :

ఒక లక్ష జిపి నిధులతో కుర్వ రాంచంద్రయ్య ఇంటి నుండి నారె గూడెం భీంరెడ్డి బావి వరకు ఫార్మేషన్ ( పానాది రోడ్డు ) రోడ్డును వేశారు. ఎర్రమట్టితో సుమారు 500 మీటర్ల ఫార్మేషన్ రోడ్డును నిర్మించారు.

నిర్మాణం చేపట్టాల్సిన ఫార్మేషన్ రోడ్డు :

ఎన్నేపల్లి రోడ్డు నుండి కొటాలగూడ రోడ్డు వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉన్నది.

పాత వాటర్ పైపు లైన్ మరమ్మతులు :

ఎన్నేపల్లి శివారు బోరు నుండి రెండు వందల మీటర్ల వరకు పాత వాటర్ పైపులైన్ ను మరమ్మతులు చేయించారు. 50 వేల జిపి నిధులతో మరమ్మతుల పనులు కొనసాగించారు.

గ్రామాభివృద్ధికి మైనింగ్ తోడ్పాటు :

ఎర్రమట్టి, సోలార్ ప్లాంట్ వలన గ్రామాభివృద్ధికి నిధులు సమకూరుతున్నాయి.

వైకుంఠధామం వాటిక నిర్మాణం :

వైకుంఠధామం నిర్మాణపు పనులు పురోగతిలో ఉన్నాయి. నల్లరాయి నేల కావడంతో పునాదులు తవ్వడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని గ్రామ ఉప సర్పంచ్ శివారెడ్డి తెలిపారు. పునాదులు తవ్వేటప్పుడు జేసిబి పళ్ళు విరగడంతో నిర్మాణపు పనులలో ఆలస్యమైనదని ఉప సర్పంచ్ అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పీరంపల్లి గ్రామం సందర్శనకు వచ్చినప్పుడు ఫిబ్రవరి మాసాంతం వరకు పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని వివరించారు. ప్రస్తుతం పునాదుల నిర్మాణం పూర్తయ్యింది. గోడల నిర్మాణం కొనసాగుతున్నది.

హరిత హారం :

పచ్చందాల గ్రామంగా తీర్చాలనే బలమైన సంకల్పం ఉన్నప్పటికీ నల్లబండ రాయి నేల సహకరించడం లేదని గ్రామ సర్పంచ్ ఎల్లన్నోల్ల జయమ్మ నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా సరే మొక్కలు నాటాలనే దృఢ సంకల్పంతో అష్టకష్టాలు పడి నల్లరాయిని జెసిబి సహాయంతో గుంతలు తవ్వించినా సరియగు గుంతలు రాలేదని ఆవేదన చెందారు సర్పంచ్. అయినప్పటికీ ఎక్కడెక్కడ మెత్తని నేల ప్రాంతం ఉందో ఆ ప్రాంతాలలో సుమారు 600 మొక్కల వరకు నాటి బతికించడం విశేషం. పతంగి, కానుగ, టేకు, కుంకుడు, దానిమ్మ, జామ వంటి మొక్కలు నాటించడం జరిగిందని సర్పంచ్ జయమ్మ అన్నారు. రాబోవు వర్షా కాలం నాటికి నర్సరీలో గ్రామావసరాన్ని బట్టి మొక్కలను పెంచనున్నట్లు వివరించారు. ప్రస్తుతం పదకొండు బెడ్లు ఉండగా అందులో ఏడింటిలో దానిమ్మ, జామ, కుంకుడు విత్తనాలు వేశామని వనమాలి సంగీతంగారి అనిత తెలిపారు. పల్లె వనానికి త్వరలో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని సర్పంచ్ జయమ్మ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## క్రికెట్ టోర్నీ బ్రోచర్ విడుదల చేసిన సునీతారెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 ( ప్రజాపాలన ) : వికారాబాద్ జిల్లా పరిధిలోని యాలాల్ మండల కేంద్రంలో ఫిబ్రవరి 22 నుండి తలపెట్టిన పట్నం సునీత మహేందర్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించిన బ్రోచర్ని ఆదివారం జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, పట్నం రినీష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాలాల్ మండల జడ్పీటీసీ సిద్రాల సంధ్యారాణి, టిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు సిద్రాల శ్యామ్ ప్రసాద్, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ గంతల్ మోయిజ్, ప్రసాద్ కుమార్, కుర్వ మహిపాల్, కుర్వ విజయ్ పాల్గొని పట్నం రినీష్ రెడ్డిని టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది.వారితో పాటు టీం రినీష్ రెడ్డి ఫర్ రెవల్యూషన్ యాలాల్ మండల సభ్యులు సంకారం లాలూ, ఇంతియాజ్, గడ్డం బాలు, ఇబ్రహీం, ఆరిఫ్, గంతల్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

### ట్రస్ట్ వ్యవస్థాపకుడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 ( ప్రజాపాలన ) : కటుంబ సభ్యుల్లో ఒకరిని శాశ్వతంగా కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించామని ఎస్కెఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ సనగారి కొండల్ రడ్డి అన్నారు. ఆదివారం జిల్లా పరిధిలోని మర్పల్లి మండలానికి చెందిన పంచలింగాల్ గ్రామంలో రొయ్యల అక్తర్ మియా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వెంటనే స్పందించి గ్రామ సర్పంచ్ సనగారి సురేందర్ రెడ్డి గ్రామస్థులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మృతుని కుటుంబానికి 5 వేల రూపాయలు నగదు అందజేశామని వివరించారు.

## బెస్ట్ హిప్నోతెరపిస్ట్ గా శశికిరణ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, పిబ్రవరి14, ప్రజాపాలన:గ్లోబల్ స్టార్టప్ సమ్మిట్ అవార్డ్స్ 2021 లో మంచిర్యాలకు చెందిన చెరుకు శశికిరణ్ కు బెస్ట్ హిప్నోతెరపిస్ట్ అనే ప్రపంచ స్థాయి అవార్డు దక్కించుకున్నాడు. ఈ వర్చువల్ సమావేశం 30 జనవరి 2021 న జరిగగా ప్రపంచ నలుమూలల నుంచి పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఆయనను ప్రపంచ స్థాయి అవార్డు తో సత్కరించారు. ఈసందర్బంగా జిల్లా కేంద్ర ం లోని ఆయన స్నేహితులు ఆదివారం ఆయనకు అబినందనలు తెలిపారు.

### కబడ్డీ అటలపోటీలను ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే



జగిత్యాల, ఫిబ్రవరి 14 (ప్రజాపాలన): జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ జూనియర్ అంతర్ మండలాల కబడ్డీ అటలపోటీల ఛాంపియన్ షిఫ్ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించిన జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధురి మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ఐఎంఏ ప్రెసిడెంట్ డా. నరహరి స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ అరే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వేయించిన ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన సర్పంచులు

బీరుపూర్, ఫిబ్రవరి 14 (ప్రజాపాలన): బీరుపూర్ మండలంతాల్లధర్మారం గ్రామంలోని అరగుండాల దేవుని వద్ద కొల్వాయి తుంగూర్ కండ్లపల్లి చిత్రవేనిగూడెం కమ్మునూర్ రేకులపల్లి గ్రామాల భక్తుల త్రాగునీటి వసతి కోసం స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు విన్నవించగా వెంటనే స్పందించి బోర్ వేయించిన ఎమ్మెల్యే కు ఆయా గ్రామాల ప్రజల తరుపున సర్పంచులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాజీ జడ్పీటీసీ కోలుముల రమణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల మహిపాల్ రెడ్డి ఎంపీటీసీ నారపాక రమ పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్ ముక్క శంకర్ సర్పంచులు పర్వతం రమేష్ చిక్రం సుగుణమారుతి యేసుదాసు చుంచు శారదనరేందర్ ఎలగందుల లక్ష్మీఅశోక్ రిక్కల ప్రభాకర్ బందేల మరియరాజేశం నాయకులు రంగు మల్లేశం ఎలుగందుల అనిల్ కుమార్ రామకిస్తూ గంగాధర్ జక్కుల చంద్రయ్య గుండ సురేష్ లింగన్న బద్ది భీమన్న చంద్రయ్య సతయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం



మధిర, ఫిబ్రవరి 14, ప్రజాపాలన :43వ వార్షిక సమ్మేళనం ది. 14-02-2021వ తేదీ ఆదివారం సంఘం అధ్యక్షులు పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్ గారి అధ్యక్షతన పాఠశాలలో జరిగినదిలి. లిప్రతి సంవత్సరం రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం కోవిడ్ కారణంగా ఒక్క రోజుకే పరిమితం చేయబడ లిఈ పాఠశాలలో ఈ సంవత్సరం క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు నూతన భవనము నిర్మాణమునకు 15 లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ తేళ్ళ వెంకటేశ్వర రావు (%ఖూూా%)గారికి, విద్యార్థులకు అవసరమైన భోజనశాల నిర్మాణమునకు 4 లక్షల రూపాయలు విరాళం అందజేసిన పూర్వ విద్యార్థి సంఘానికి ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేసిందిలి. ఈ పాఠశాలలో పై వసతులు కల్పించుటకు సహకరించిన పాఠశాల హెచ్ఎం శ్రీ నారాయణ, శ్రీ సాదం వెంకటేశ్వర రావు ఉపాధ్యాయులకు సంఘం ఘనంగా సత్కరించిందిలి. ఈ సమావేశంలో కార్యదర్శి శ్రీ మాధవరపు నాగేశ్వరరావు, బాధ్యులు శ్రీ చేరుపల్లి శ్రీధర్, శ్రీ పుల్ల ఖండం చంద్రశేఖర్, శ్రీ అవ్వా రమణ రావు, శ్రీ మక్కెన నాగేశ్వరరావు లతోపాటు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, టెలిఫోన్ రిటైర్డ్ %ణజు% అచ్యుత రామారావు గారు, హైదరాబాదు నుండి విచ్చేసిన మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ బాధ్యులు సినీ కళాకారులు శ్రీ గోవిందరావు, శ్రీ వీరభద్రం తదితరులు పాల్గొన్నారులి. ఈనాటి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయటానికి సహకరించిన శ్రీ బుర్రా లక్ష్మీనారాయణ, శ్రీ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి గార్లకు సమావేశం ధన్యవాదములు తెలియజేసి పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్, అధ్యక్షులు

# రైతు సంక్షేమమే లక్ష్యంగా కృషి

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 ( ప్రజాపాలన ) : రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని సాకేత్ నగర్ లోని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కమార్ నివాసంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ మండలానికి చెందిన మదన్ పల్లి గ్రామంలో సాయంత్రం 4 గంటలకు తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నాయకుడు భట్టి విక్రమార్క రైతు భరోసా ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. రైతులకు ఎల్లవేళలా చేదోడువాదోడుగా నిలుస్తుందని పేర్కొన్నారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క రైతుల సమస్యలను గొంతెత్తి చాటారని పేర్కొన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మల్కాజిగిరి ఎంపి రేవంత్ రెడ్డి చేపట్టిన రైతు భరోసా కార్యక్రమం ఈ నెల 16వ తేదీన రావిరాల దగ్గర ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నట్లు వివరించారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ప్రెస్ మీట్ ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నామని అన్నారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన చట్టాలను ఉపసంహరించే వరకు అవిశ్రాంత పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని విడమర్చి వివరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వి.సత్యనారాయణ, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రత్నారెడ్డి, కోటపల్లి మండల అధ్యక్షుడు వహీద్, కాంగ్రెస్ నాయకులు చాపల శ్రీనివాస్ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కమాల్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దానాలన్నింటిలో అన్నదానం మిన్న

### ఎంకెఆర్ సంస్థ సభ్యులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 ( ప్రజాపాలన ) : దానాలన్నింటిలో అన్నదానం మిన్న అని ఎంకెఆర్ సభ్యులు అనిల్, పరమేష్ లు అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ధన్నారం గ్రామ సమీపంలోని స్వామి వివేకానంద గురుకుల ఎక్సలెన్స్ యజ్ఞ అనాథ ఆశ్రమ విద్యార్థులకు ఆహార పదార్థాలతో పాటు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టపడి సంపాదించిన సొమ్ములో ఎంతో కొంత ఇతరులకు సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో మాకు తోచిన సహాయం చేస్తున్నామని వివరించారు. మాకు ఆర్థికంగా చేయూతనిచ్చిన ఎంకెఆర్ సంస్థకు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు. మేము సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని అనాథ ఆశ్రమ విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఈ పని చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనిల్, పరమేష్, సురేష్, రాజు, శివరాం, ప్రశాంత్, శ్రీను, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


## పద్మశాలి సంఘం జెండా ఆవిష్కరణ



జన్నారం ఫిబ్రవరి 14 ప్రజా పాలన:మండల కేంద్రంలో గల మార్కండేయ ఆలయంలో మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జెండా ఆవిష్కరించారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు చెట్టు పల్లి గంగన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు సారంగపాణి చిరంజీవి వీరయ్య సత్యం దశరథం లక్ష్మీనారాయణ మధు తదితరులు పాల్గొన్నారు.

## విరాళాలు అందజేత

జన్నారం ఫిబ్రవరి 14 ప్రజా పాలన :అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిర నిర్మాణానికి సేకరించిన నిధులను ఆదివారం హిందూ పరిరక్షణ సమితి సభ్యులకు అందజేయడం జరిగిందని బాదం పల్లి గ్రామ పూజారి అశోక్ తెలిపారు. గ్రామంలో విరాళాలు సేకరించగా రూపాయలు 10000 సేకరించడం జరిగిందని వాటిని ఆదివారం హిందూ పరిరక్షణ కమిటీ నాయకులు కస్తూరి నాగేష్ కు అందజేయడం జరిగిందన్నారు.



## మడుపల్లి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి సమ్మేళనం



మధిర, ఫిబ్రవరి 14, ప్రజాపాలన : మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈరోజు జరుగబోవు పూర్వ విద్యార్థి సమ్మేళనం కార్యక్రమం పురస్కరించుకొని మునిసిపల్ వైస్-చైర్పర్సన్ విద్యా లత వెంకట రెడ్డి,6వ వార్డు కౌన్సిలర్ తొగరు వరలక్ష్మి ఓంకార్,7వ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ మరియు విద్యా కమిటీ చైర్మన్ వేల్పుల రాజేశ్వరి గార్ల ఆధ్వర్యంలో పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమం మునిసిపల్ సిబ్బందితో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెరాస నాయకులు మేడికొండ కిరణ్,తొగరు ఓంకార్ గ్రామ పెద్దలు ఊట్ల పిచ్చయ్య, పంగా శేషగిరిరావు, కాశిని తిరుపతి స్వామి తదితరులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీర జవాన్‌లకు నివాళులు



మధిర, ఫిబ్రవరి 14, ప్రజాపాలన : స్విమ్మర్స్ అషోషియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి గారి ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 14 వ తేదీన పుల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీర జవాన్ లకు ఈ రోజు మధిర వైఎస్సార్ సర్కిల్ నందు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కృష్ణారావు గారు, పల్లపోతు ప్రసాద్ గారు , వేముల అంజనేయలు గారు , చల్లా సత్యనారాయణ గారు , వెలివెల శ్రీధర్ గారు, సంతోష్ కుమార్ గారు, హనుమ గారు , వెంకట కృష్ణ గారు, గోపి గారు, చావా అప్పరావు గారు , రాము %�డ% శ్యామ్ బ్రదర్స్, టీచర్ అప్పారావు గారు, చౌదరయ్య గారు, పాషా గారు, ఆదాము గారు, కోటేశ్వరరావు గారు, మేడ వెంకటేశ్వర రావు, కిషోర్ గారు మరియు మధిర స్విమ్మర్ సభ్యులు పాల్గొన్నారు.

## "రామయ్య మాస్టారు" ట్రైలర్ విడుదల

మధిర, ఫిబ్రవరి 14, ప్రజాపాలన : మధిరలోని ఖాజిపురం గ్రామానికి చెందిన యువ దర్శకుడు "ఎ.ఆర్.సమీర్" నూతన చిత్రం "రామయ్య మాస్టారు" ట్రైలర్ విడుదల అయ్యి ప్రేక్షకుల నుండి మంచి స్పందనను పొందుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఎ.ఆర్.సమీర్ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని తాను ఎంతో కష్టపడి తీశానని మరియు ఈ చిత్రం ఆద్యంతం వినోదాత్మకంగా మరియు యువతకు మంచి సందేశాన్నిచ్చే మంచి కథతో అలరిస్తుందని తెలియజేశారు ఈ చిత్రం ట్రైలర్ ని యుట్యూబ్ లో తన "%ూా=ూావీజుజు=ఖశ్రీనెఐవం%" ఛానల్ లో వీక్షించి, షేర్ చేసి తన ఛానల్ ని సబ్స్క్రయిబ్ చేసుకొని సపోర్ట్ చేయవల్సిందిగా కోరారు. ఈ చిత్రానికి నదీమ్ కెమెరామెన్ గా చేయగా, శోభన్ బాబు భోగరాజు, ప్రవీణ్ చిన్నా, జానీ, సాయి బాబు, ఎ.ఆర్.సమీర్, రమీజ్, నదీమ్, నెమలి రవి, అబ్దుల్, రాజు నటించారు.




# బెస్ట్ పోస్ట్ మాన్ అవార్డు గ్రహీత బీజ్జాల శేషు



మధిర, ఫిబ్రవరి 14, ప్రజాపాలన :పోస్ట్ మాన్ గారికి వికాస తరంగిణి, మధిర శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానంలి. 2019-2020 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు భారతీయ తపాల శాఖ ప్రతి సవత్సరం అందించే అవార్డ్ లో బాగంగా , ఈ సంవత్సరం ఉత్తమ పోస్ట్ మాన్ కేటగిరీ లో తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికైన పోస్ట్ మన్ , శ్రీ బీజ్జాల శేషు, మధిర పోస్ట్ మాన్ కు.... అతని విశిష్ట సేవలకు గుర్తింపు గా డాక్ సేవ అవార్డ్ ప్రకిటించారు. మధిర పోస్ట్ మాన్ కు అభినందనలు.. 2008 లో పాత పాల్వంచ పోస్ట్ ఆఫీస్ కు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా సెలెక్ట్ అయిన దగ్గర నుండి తనదైన శైలి లో సేవలందిస్తూ అనేక అవార్డు లు రివార్డ్ లు అందుకున్న శ్రీ శేషు గారు.... 2017 అక్టోబర్ లో విడుదలైన ప్రమోషన్ ఫలితాలలో సైతం టాప్ లో సెలెక్ట్ ఐ ప్రమోషన్ మీద మధిర పోస్ట్ %శీటటఱవ% కు వచ్చారు.... ఈ క్యాడర్ లో సైతం విశిష్ట సేవలు కొనసాగిస్తూ.... మధిర పట్టణ ప్రజలకు మరియు చుట్టు పక్కల గ్రామ ప్రజలకు అనేక రకాల పోస్టల్ సేవలు అందిస్తూ తనదైన ముద్ర తో జాయిన్ అయిన దగ్గర నుండి అనేక అవార్డ్ లు సొంతం చేసుకున్నారు.. 2019 లో ఢిల్లీ బ్యాంకింగ్ అండ్ పర్సనల్ శ్రీ సంధ్య రాణి మేడం చేతుల మీద గా డివిజనల్ బెస్ట్ పోస్ట్ మాన్ అవార్డ్ సైతం సొంతం చేసుకున్నారు. ఈ దశలో ఈ రోజు విడుదలైన శ్రీ చీఫ్ పోస్ట్ మాస్టారు హైదబాద్ వారి ప్రకటనలో సైతం తెలంగాణ మొత్తం లో ఎంపికైన ఒకే ఒక పోస్ట్ మాన్ గా తన కెరీర్ లో మరో కలికి తురాయిని సొంతం చేసుకున్నారు.... లిచేసేది ఏ స్థాయి ఉద్యోగం అనేది కాకుండా అంకితభావంతో పని చేస్తే తగిన గుర్తింపు వస్తుందని రుజువు చేశారు బీజ్జాల శేషు. బీజ్జాల శేషు గారి విశిష్ట సేవలకు భారత ప్రభుత్వం డాక్ సేవక్ అవార్డు వచ్చిన సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వికాస తరంగిణి మధిర శాఖ అధ్యక్షులు కుంచం కృష్ణారావు గారి ఆధ్వర్యంలో బీజ్జాల శేషు గారిని ఘనంగా సన్మానించడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి మధిర శాఖ అధ్యక్షులు కుంచం కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి కోమటీడి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చారుగుండ్ల నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు చెడే రామకోటేశ్వరరావు, ధ్యాన చక్ర హీలింగ్ పీఠం వ్యవస్థాపకులు మహంకాళి రామకృష్ణ తిలక్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం చైర్మన్ కపిలవాయి జగన్మోహన్ రావు, శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు శ్రీ ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు, కళ్యాణ మండపం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కురువెళ్ళ వెంకట పురుషోత్తమరావు (కృష్ణ) గారు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండెల సూర్యప్రకాశరావు గారు పాల్గొన్నారు.

# సేవకై జీవించు - సేవకై తపించు





మధిర, ఫిబ్రవరి 14, ప్రజాపాలన : మధిర సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత నిరుపేదలకు పర్యావరణ పరిరక్షణ కొరకు సంచులు పంపిణీ కార్యక్రమం. లిఈరోజు లడక బజారు నందు (రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద) సందులో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలు గౌసియా బేగం ఇంటిదగ్గర ఉన్న అత్యంత బీద మహిళలకు భూతాపాన్ని నివారించుటలో భాగంగా, ప్లాస్టిక్ వస్తువులను నిషేధిస్తూ, "ప్రకృతిని కాపాడుకొనుటకు" "మధిర సేవా సమితి ఆధ్వర్యంలో" ముఖ్య అతిథులు హెచ్ పి గ్యాస్ అధినేత "శ్రీమతి దోసపాటి కళ్యాణి" గారి చేతుల మీదుగా గుడ్డ సంచులు పంపిణీ కార్యక్రమం చేపట్టినారు. లిఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి కళ్యాణి గారు సేవా సమితి కార్యక్రమాలు అభినందిస్తూ, మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం నివారించుటలో ప్రతి ఒక్కరు తమ కర్తవ్యంగా భావిస్తూ, ముఖ్యంగా గృహిణిలు, గుడ్డ సంచులు వాడుకలో తెస్తూ, భావి తరాలకు చక్కటి వాతావరణాన్ని అందించాలని అనే సందేశంతో పట్టణములో నివాసాలకు వచ్చి మీ దగ్గర పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. మరియు సేవా సమితి చేపట్టే సేవా కార్యక్రమాలకు మా యొక్క ఆర్థిక సహకారం అందిస్తామని వ్యక్తపరిచినారు. లిఈ కార్యక్రమంలో అధ్యక్షులు వల్లపోతు ప్రసాదరావు, మాట్లాడుతూ దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోమటిడి శ్రీనివాసరావు గారు, ప్రధాన కార్యదర్శి మిర్యాల కాశీ విశ్వేశ్వరరావు, కోశాధికారి యర్రా లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ చారు గుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జంగా నర్సిరెడ్డి పాల్గొన్నారు.



## ఆరోగ్యం కోసం అరటిపండ్ల పంపిణీ

మధిర, ఫిబ్రవరి 14, ప్రజాపాలన :కుందా సావిత్రి సేవాసమితి భవనములో మధిర బాబ్లా గారు మరియు యార్లగడ్డ నరసింహారావు గారి ఆర్థిక సహకారంతో ఉచిత హెూమియో వైద్యశాల డాక్టర్లు %ూ%.హారిక గారి చేతుల మీదగా అరటి పండ్లు పంపిణీ చేశార. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని, ప్రతి ఒక్కరు రోజూ తినే ఆహారంలో పండ్లు తీసుకుంటే చక్కటి పోషక విలువలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూమియో వైద్య శాల నిర్మాణ దాతలు కుందా నాగభూషణం గారు హెూమియో వైద్యశాల ఆర్గనైజర్ సంక్రాంతి శ్రీనివాసరావు, డాక్టర్ కామేశ్వరరావు వాలంటీర్లు కుటుంబరావు, హరీష్, చేడే శ్రీనివాస్, , పోతినేని మురళీకృష్ణ, హరీష్ , , నందిని, రాజేశ్వరి ,త్రివేణి తదితరులు పాల్గొన్నారు.


## సేవా సదనము వసతిగృహం నందు అన్న వితరణ



మధిర, ఫిబ్రవరి 14, ప్రజాపాలన : షేక్ నాగుల్ మీరా)-సమీరా (రోజా) గార్ల పెండ్లి రోజు సందర్భంగా వారు ఈరోజు మధిర డాక్టర్ వసంతమ్మ గారి మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల సేవా సదనము వసతిగృహం నందు అన్న వితరణ చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని గౌరవనీయులు మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం విద్యలత - వెంకటరెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లో ఆర్టీసీ రిటైర్ ఉద్యోగి %ూూ% ఖాదర్ గారు,%=ుజ% రామచంద్ర రావు- మల్లేశ్వరి గార్లు,సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న మెగా వైద్య శిబిరం

క్యాతన్పల్లి, ఫిబ్రవరి 14, ప్రజాపాలన : పురపాలక సంఘం రామకృష్ణాపూర్ పట్టణం టిఆర్ఎస్ కార్యాలయంలో చైర్ పర్సన్ జంగం కళ, టీఆర్ఎస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 17న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిభరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మెస్ విద్యా సాగర్ రెడ్డి, సీనియర్ నాయకుడు అబ్దుల్ అజీజ్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఫిబ్రవరి 17న బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమెమ్మల్యే బల్క సుమన్ వస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. రెండో వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ ఎమ్మెలుగా గెలిచినప్పటి నుండి చెన్నూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంలో బాల్క ఫౌండేషన్ ద్వారా మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ క్యాంపును పురపాలక సంఘంలోని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అపోలో రీచ్ వైద్యులు అందించే చికిత్సలు పరీక్షలు మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకలు కీళ్లకు నరాలకు సంబంధిత వ్యాధులు చూడడంతో పాటు మూత్ర సంబంధిత వ్యాధులు మూత్ర పిండాలు సాధారణ జబ్బులు స్త్రీలకు సంబంధించిన ప్రత్యేక నిపుణులు కన్ను , ముక్కు, గొంతు, వరీక్షలు నిర్వహించడంతో పాటు జనరల్ ఫిజీషన్ డెంటల్, జనరల్ సర్జన్, చిన్న పిల్లలతో పాటు వివిధ వ్యాధులకు ఉచిత వైద్యంతో పాటు తగిన మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆకాశాన్ని పురపాలక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గాండ్ల నమ్మయ్య, కౌన్సిలర్లు సంపత్, తిరుపతి, అసీల్ రావు, కో ఆప్షన్ సభ్యుడు సుదర్శన్, మహిళా నాయకురాలు నరెడ్ ల కల్పన, యువనాయకులు సత్యపాల్, ఎర్రబెల్లి, రాజేష్, సతీష్ కుమార్, ప్రేమ్ సాగర్, చంద్రకిరణ్ తొండ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# సైనికులకు నివాళి

మధిర, ఫిబ్రవరి 14, ప్రజాపాలన : పేపర్ 14భారత్ బ్లాక్ డే సందర్భంగా వీరమరణం పొందిన సైనికులకు మడుపల్లి విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నివాళులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కోట్ల మంది గుండెల్లో మేమున్నామని ధైర్యం నింపే అండగా వారే సైనికులు అటువంటి సైనికులకు కొరకు ఫిబ్రవరి 14 బ్లాక్ డే గా సందర్భంగా సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారుఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక సభ్యులు సంగు కృష్ణాంజనేయులు,మేడికొండ కిరణ్,తోగరు ఓంకార్, కంభం శివకృష్ణ,చింతల గోపిరాజు వేల్పుల, కృష్ణకాంత్, పడగల భాస్కర్ తదితరులు పాల్గొన్నారులి





ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |

## ప్రేమికుల రోజును జరుపుకోవాల్సిన అవసరమేంటి?



పెళ్లయ్యాక వేలంటైన్స్ డే ని నిహారిక ఎలా జరుపుకుంటున్నారు? అసలు అడగకూడని ప్రశ్న ఇదని నిహారిక జవాబు చూస్తే అర్థమవుతుంది. అసలు ప్రేమికుల రోజును ఒకరోజుగానే సెలబ్రేట్ చేసుకోవడం ఎందుకు? ప్రతిరోజూ ప్రేమను గొప్పగా సెలబ్రేట్ చేసుకోవాలి. ప్రేమించిన వ్యక్తి కళ్ల ముందు ఉంటే అదే ప్రేమ! అందుకే ఒకే ఒక రోజు కేటాయించడం తనకెందుకో నచ్చదన్నారు. ప్రతి ఒక్కరికీ ఎదుటి వ్యక్తి మీద ప్రేమ ఉంటుందన్నారు. అందుకే ప్రేమికులరోజునే కొత్తగా జరుపుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఇక చైతన్యతో తనకు చాలా ముందే పరిచయం లేదని పెద్దలు కలిశాకే పరిచయం అని ఆ తర్వాతే ప్రేమ .. పెళ్లి అని కూడా నిహారిక వెల్లడించారు. చైతన్యతో పెళ్లి ప్రపోజల్స్ రాగానే.. మీ పెద నాన్న చిరంజీవి ఏమన్నారనే ప్రశ్నకు పరస్పరం ఇష్టపడితేనే పెళ్లి చేసుకోమని ఆయన అన్నారు అని కూడా తెలిపారు. ఇక భార్యాభర్తలిరువురూ స్నేహితుల్లా కలిసుంటామని కూడా వెల్లడించారు. ఇక తన తండ్రిపై ప్రేమను కూడా నిహారిక దాచుకోలేకపోయారు. ఆన్ స్క్రీన్ లో దనాన్న చిరంజీవి తనకు ఇష్టమైన హీరోఅని నిహారిక వెల్లడించారు.

## పక్కా కమర్షియల్ బాస్ లంతా ఏకమయ్యారు!?

కమర్షియల్ సినిమాకి సరికొత్త భాష్యం చెబుతూ ఎప్పటికప్పుడు బ్లాక్ బస్టర్లు ఇండస్ట్రీ రికార్డ్ హిట్లు అందిస్తూ తెలుగు సినిమాని కొత్త పుంతలు తొక్కిస్తున్న గురూజీలంతా ఏకమయ్యారు మరోసారి. ఈసారి ఏకంగా కమర్షియల్ కే బాప్ అనిపించేలా పక్కా కమర్షియల్ అంటూ సినిమానే తీస్తున్నారు. ఇంతకీ ఎవరీ గురూజీలు అనేది ప్రత్యేకించి విడిగా చెప్పాలా? అల్లు అరవింద్ సర్పణలో బన్ని వాస్- యువి వంశీ నిర్మాతలుగా మారుతి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. పక్కా కమర్షియల్ అన్న టైటిల్ తోనే పక్కా వాణిజ్య పంథా సినిమా తీస్తున్నామని చెప్పకనే చెప్పారు కాబట్టి....ఒకటే క్యూరియాసిటీ నెలకొంది. ప్రీలుక్ పోస్టర్ లో వైట్ షర్ట్ పై బ్లాక్ సూట్ వేసి సక్సెస్ ని సింబాలిక్ గా చూపించినప్పుడే అర్థం చేసుకోవాలి వీళ్లెంత కమర్షియల్ బాస్ లో! గోపిచంద్ హీరోగా ఈ సినిమా తెరక్కనుంది.




మార్చ్ 5న షూటింగ్ ప్రారంభం అవుతుం డగా.. అక్టోబర్ 1న సినిమా విడు దల చేయనున్నామని చిత్రబృందం వెల్లడించింది. గీత ఆర్ట్స్ 2-యు.వి. క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తు న్నాయి. రాశిఖన్నా ఈ సినిమాలో నాయిక అన్న ప్రచారం సాగుతోం ది. గోపీచంద్ నటించిన సీటీమార్ ఏప్రిల్ 2న విడుదల కానున్న సంగతి తెలిసిందే. భవ్య క్రియేషన్స్ లో వరుసగా సినిమాలు చేసే గోపిచంద్ జీఏ2లో తొలి సినిమా చేస్తుండడం ఆసక్తికరం.

## 'గుర్తుందా శీతాకాలం'.. ఈ పోస్టర్ ఎలా మరువగలం?




టాలీవుడ్లో విలక్షణమైన నటుల్లో సత్యదేవ్ ఒకరు. ఇండస్ట్రీలో ఎవరి అండా లేకుండా ఎదుగుతున్న ఈ హీరో.. తన కంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. కాగా.. సత్యదేవ్ లేటెస్ట్ మూవీ 'గుర్తుందా శీతాకాలం'. మిల్కీ బ్యూటీ తమన్నా ఇందులో హీరోయిన్గా నటిస్తోంది. కన్నడ చిత్రం 'లవ్ మాక్టైల్'కు రీమేక్ గా వస్తున్న ఈ చిత్రాన్ని.. నాగశేఖర్ తెరకెక్కిస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న ఈ మూవీ ఫస్ట్ లుక్ రిలీజ్ చేసింది యూనిట్. ఈ పోస్టర్ లో హీరో హీరోయిన్లు ఒకరి చేతులు మరొకరు పట్టుకోగా.. కళ్లు మాత్రం ప్రేమ కావ్యాలు రచిస్తున్నాయి. కళ్లతోనే అనంతమైన ప్రేమను ఇచ్చిపుచ్చుకుంటున్నాయి దేహాలు! చేతివేళ్ల మధ్యలోని కాఫీ కప్పు పొగలు వెదజల్లుతుంటే.. వీరి మనసులు ప్రేమదేశంలో రివ్వున విహరిస్తున్నాయి. క్లీన్ లవ్ ను ప్రొజెక్ట్ చేసిన ఈ ఫస్ట్ లుక్.. ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుం టోంది. టాప్ హీరోయిన్ తమన్నా ఈ సినిమాతోపాటు పోస్టర్ కు కూడా మరింత అందాన్ని అద్దింది. సత్యదేవ్ యాజ్ యూజవల్ గా తన ఆర్ద్రతను ముఖంలో పలికించాడు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా రిలీజ్ చేసిన ఈ లుక్ లవ్ బర్డ్స్ కు తప్పకుండా రీచ్ అయ్యేలా ఉంది. ఈ చిత్రాన్ని నాగశేఖర్ మూవీస్ బ్యానర్పై నాగశేఖర్ భావన రవి రామారావు చింతపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాల భైరవ సంగీతం సమకూరుస్తున్నారు. ప్రేమికులకు వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు తెలిపిన యూనిట్.. త్వరలోనే ట్రైలర్ రిలీజ్ చేస్తామని ప్రకటించింది.

## నారప్పగా అదరగొడుతున్న వెంకీ.. ఆ యాక్షన్ చూస్తే రోమాంచితమేనట!


తమిళ్లో ధనుష్ హీరోగా తెరకెక్కిన అసురన్ ఒక సంచలనం. సమాజంలో వేళ్లూనుకున్న క్యాస్టిజాన్ని నిలదీస్తూ సాగిన ఈ మూవీ.. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమాను తెలుగులో విక్టరీ వెంకటేష్ రీమేక్ చేస్తున్న విషయం తెలిసిందే. దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ మంచి ఇంప్రెషన్ కొట్టేసింది. గత చిత్రాల మాదిరిగానే ఫ్యామిలీ వెకేషన్ ను పరిచయం చేశాడు దర్శకుడు. ఇక రీసెంట్ గా వెంకీ బర్త్ డే రోజున




రిలీజ్ చేసిన స్మాల్ వీడియో క్లిప్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. లేటెస్ట్ అప్డేట్ ఏమంటే.. 'నారప్ప' సినిమా ఫస్ట్ కాపీ పూర్తి అయిందని సమాచారం. అంతేకాదు.. ఈ సినిమాకు ఆ మేరకు డబ్బింగ్ కూడా పూర్తి చేశాడట వెంకీ. అయితే.. ఈ సినిమా ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే యాక్షన్ సీక్వెన్స్ చూస్తే.. గూస్ బంప్స్ అవుతాయట. వెంకీ చేసిన ఈ రోమాంచితమైన రిస్కీ స్టంట్స్ అద్భుతంగా వచ్చాయని సమాచా రం. ఈ సీక్వెన్స్ సీన్స్ సినిమా మొత్తంలోనే వెరీ ఇంపార్టెంట్ రోల్ ప్లే చేయనున్నాయట. ఈ సినిమాలో వెంకటేష్ సతీమణిగా ప్రియమణి నటిస్తుండగా.. రెండవ హీరోయిన్ పాత్రలో మలయాళ నటి రెబ్బ మోని క జాన్ కనిపించనుంది. ఈ ప్రతి ష్టాత్మక చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ ప్రై.లి క్రియేషన్స్ పతాకాలపై డి.సు రేష్బాబు కలైపులి ఎస్. థాను సం యుక్తంగా నిర్మిస్తున్నారు.

## పాన్ ఇండియా హీరో అంత పెద్ద షాకిస్తాడనుకోలేదు!

కేజీఎఫ్ చిత్రంతో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగాడు రాకింగ్ స్టార్ యష్. ఒక సామాన్య ఆర్టీసీ డ్రైవర్ కొడుకు అసాధారణ హీరోగా ఎదిగిన తీరుకు ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు కేజీఎఫ్ 2 పై బోలెడంత ఉత్కంఠ నెలకొంది. కేజీఎఫ్ కంటే పది రెట్లు అదనంగా బిజినెస్ చేస్తున్న ఈ సినిమా విజయంపై కూడా అంతే భారీ అంచనాలున్నాయి. ఇలాంటి నేపథ్యంలో యష్ తదుపరి ఎంపికలు ఎలా ఉంటాయో చూడా లన్న ఆసక్తి అభిమానుల్లో ఉంది. కన్నడ రాకింగ్ స్టార్ యష్ తో సినిమా చేసేందుకు దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి... సౌత్ స్టార్ డైరెక్టర్ శంకర్ సహా పలువురు సౌత్ డైరెక్టర్లు.. అటు నార్త్ నుంచి ప్రముఖ దర్శకులు కూడా వెయిటింగ్ లో ఉన్నారు. ఈసారి తన లెవల్ ని మరో లెవల్ కి చేర్చగల సమర్థులే వీరంతా. అయితే యష్ వీళ్లకు ఛాన్సు ఇచ్చాడా? అంటే.. ఊహించని పెద్ద షాక్ నే ఇచ్చాడు అతడు. ఈసారి కూడా కేజీఎఫ్ డైరెక్టర్.. కన్నడ లోకల్ కుర్రాడు ప్రశాంత్ నీల్ లానే మరో కన్నడ దర్శకుడికే అతడు ఛాన్సివ్వ డం సంచలనంగా మారింది. అతడి పేరు నార్తన్. యాక్షన్ సినిమాతో సత్తా చాటిన ట్రాక్ రికార్డ్ అతడి సొంతం. అందుకే ఇప్పుడు మరో భారీ యాక్షన్ సినిమాకు నార్తన్ తో కలిసి యష్ ప్లాన్ చేస్తున్నాడన్న టాక్ వినిపిస్తోంది. నార్తన్ ఇంతకు



ముందు మఫ్టీ అనే యాక్షన్ సినిమా తీశారు. అతడు ఇప్పటికే యష్ కోసం స్క్రిప్టు రెడీ చేశాడు. అయితే రాజమౌళి.. శంకర్ లాంటి వారినే మించే సినిమాని తీయాల్సిన బాధ్యత ఇప్పుడు అతడిపై ఉందని భావించవచ్చు. అలాగే స్టార్ డమ్ అందిపుచ్చుకున్న తర్వాత లోకల్ దర్శకుల్ని మర్చిపోకుండా యష్ అవకాశమివ్వడం అతడి డౌన్ టు ఎర్త్ స్వభావానికి సింబాలిక్ అని భావించాల్సి ఉంటుంది.

## సింగర్ ఆలియా.. శ్రేయా ఘోషల్ ఔట్!!

ప్రతిష్ఠాత్మక అక్టోబర్లో రిలీజవుతున్న సంగతి తెలిసిందే. ఇంతకీ ఈ సినిమాకి పాటలు పాడుతున్నది ఎవరో తెలుసా? ప్చ్.. ఎవరో శ్రేయా ఘోషల్ అయ్యుంటారు అనుకుంటున్నారా? కానీ ఇప్పుడు తెలిసిన సమాచారం ఏమంటే.. హిందీ వెర్షన్ పాటను ఆలియా పాడేస్తోందట. ఈ మూవీలో అల్లూరి సరసన సీతగా నటించేస్తున్న ఆలియా ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించాల్సి ఉండగా.. ఆ పాటను తానే స్వయంగా ఆలపించేస్తోందట. సంజయ్ లీలా భన్సాలీ గంగూబాయి కతియావాడిలో అలియా భట్ పాటలు శ్రేయా ఘోషల్ చేత పాడించినా.. ఎస్ ఎస్ రాజమౌళి మాత్రంలో




పాటకు అలియా భట్ కే ఛాన్సిచ్చేశారట. ఆలియా ఇంతకుముందు ఇంతియాజ్ అలీ హైవే లో .. శశాంక్ ఖైతాన్ హంప్టీ శర్మ కి దుల్హానియాలో పాడిన విషయం తెలిసిందే. ఆ పాటల్ని అభిమానులు ఇంకా మర్చిపోనే లేదు. ఇపుడు హిందీ వెర్షన్లో పాడటానికి సిద్ధమైపోతోంది. ఓ సోర్స్ వివరాల ప్రకారం.. ఆలియాకు లో ఒక పెద్ద పాట ఉంది. అద్భుతంగా డ్యాన్స్ చేస్తూనే.... స్వయంగా పాడాల్సి ఉంటుందట. తమిళం - తెలుగు భాషలలో ఉచ్చారణ సమస్య ఉంటుంది కాబట్టి పాడటం లేదు కానీ హిందీ వరకూ ఆలియానే పాడే స్తోందట. మరోవైపు గంగూబాయి కతియావాడి లో అలియా పాత్ర మొదటి ఫ్రేమ్ నుండి చివరి వరకు తెరపై కనిపిస్తుంది. అతిథి పాత్ర లో కనిపిస్తుంది. గెస్ట్ స్టార్ అని టైటిల్స్ లో వేస్తారన్న టాక్ కూడా వినిపిస్తోంది.

## బ్యాక్ టు బ్యాక్ హీట్ పెంచుతున్న చియాన్ వారసుడు

చియాన్ విక్రమ్ నటవారసుడు ధ్రువ్ విక్రమ్ తొలి ప్రయత్నమే నటుడిగా విమర్శల ప్రశంసలు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆదిత్య వర్మ (అర్జున్ రెడ్డి రీమేక్) గా చక్కని హావభావాలతో ఈ చాక్లెట్ బోయ్ ఆకట్టుకున్నాడు. బాక్సాఫీస్ ఫలితంతో సంబంధం లేకుండా నటవారసుడు మెప్పించాడన్న టాక్ వచ్చింది. ప్రస్తుతం అతడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హీట్ పెంచేస్తున్నాడు. ప్రస్తుతం పేట దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ తో కలిసి తదుపరి చిత్రం షూటింగ్ కోసం సిద్ధంగా ఉన్నాడు ధ్రువ్. గతేడాది తాను విక్రమ్ 60 వ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నానని.. ఇది పూర్తి యాక్షన్ ఎంటర్ టైనర్ అవుతుందని వెల్లడించడం ద్వారా పేట దర్శకుడు అభిమానులను ఆశ్చర్యపరిచాడు. ఈ ప్రాజెక్టులో కుమారుడు ధ్రువ్ తో పాటు విక్రమ్ ప్రధాన పాత్రలో కనిపిస్తారు. విక్రమ్ 60గా చెబుతున్న ఈ చిత్రం మార్చిలో సెట్స్ పైకి వెళ్లనుంది. మార్చి మొదటి వారంలో విక్రమ్ - ధ్రువ్



ఈ చిత్ర సెట్స్లో చేరనున్నారు. విక్రమ్ ఈ నెల చివరి నాటికి మణిరత్నం పొన్నియిన్ సెల్వన్ షూటింగ్ పూర్తి చేసి కార్తీక్ సుబ్బరాజ్ చిత్రానికి సంబంధించిన పనులను ప్రారంభిస్తాడు. గ్యాంగ్స్టర్ డ్రామాగా చెబుతున్న ఇందులో ప్రధాన భాగం మదురై- చెన్నైలలో చిత్రీకరిస్తారు. మొత్తం తారాగణం - సిబ్బందికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలో వస్తుంది. కార్తీక్ సుబ్బరాజ్ స్క్రిప్టింగ్ చివరి దశలోనే ఉన్నారని తెలిసింది. ఇదిలా ఉండగానే ధ్రువ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయనున్నాడు. తాజాగా మురగదాస్ అసిస్టెంట్ రవికాంత్ అనే కొత్త డైరెక్టర్ కి ధృవ్ విక్రమ్ ఓకే చెప్పాడని తెలిసింది. ఈ మూవీ కోసం ధృవ్ ప్రస్తుతం కొత్త హెయిర్ స్టైల్ తో పాటు షార్ప్ లుక్ కోసం ట్రై చేస్తున్నారట. లుక్ ఛేంజ్ కోసం వ్యక్తిగత ట్రైనర్ సమక్షంలో షావ్ హాన్ లో తీవ్రంగా శ్రమిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ లవ్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ మూవీలో ప్రియా ప్రకాష్ వారియర్ కథానాయిక అని కూడా తెలిసింది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com